మధుమేహ, మూత్ర
నిర్గుణజీకి పదుసొంపి ఛేకమంజిన
వాడ బడుచున్న నాజా క్రాసం
ఆయుర్వేదశిక్షణ
బజిగియంటలతో తొల్లారకీ యునిక్ స్టాను యుధ్వ
కొమ్మాలూరు(ప్ర) గుంటూరుజిల్లా
(HO) ఆల్ బజిరియంటలతో పాటోగ్రాఫిక్ అండ్ స్పెకిలతో స్టోర్సు.
పాత్రికోడ్, తాబుమువాడ.1. ఫోన్: 728.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 35

బుధవారం 6-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు అవదువమునకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

కాశ్మీర్ కు పరిష్కారమార్గం: రాజాజీ అబ్దుల్లాల సమిష్టి పథకం

విషయ వివరణకు షేక్ సాహెబ్ నిరాకరణ: తమ నిర్ణయం ఆచరణసాధ్యమని ప్రకటన

స్వతంత్రపారీ నాయకునితో 3 గంటల సేపు చర్చ: ప్రధాని ప్రభృతులకు చర్చల పర్యవసానం నివేదించే సంకల్పం

మద్రాస్, మే 5:

కాశ్మీర్ సమస్యాపరిష్కారం సాధ్యము, ఆచరణయోగ్యము అని నేను, రాజాజీ విశ్వసిస్తున్నాము. మేము ఉభయులము కలిసి ఒక నిర్ణయానికి వచ్చాము. ఆ నిర్ణయాన్ని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, తదితర నాయకులముందు వుంచుటకు గాను ఢిల్లీ వెడుతున్నాను" అని ఇవాళ ఉదయం శ్రీ సి రాజగోపాలాచారితో మూడుగంటలు చర్చించిన అనంతరము షేక్ అబ్దుల్లా చెప్పారు.

అయితే తనకు రాజాజీకి మధ్య కుదిరిందని చెప్పిన కాశ్మీరు సమస్యా పరిష్కారమార్గమును వివరించటానికి షేక్ అబ్దుల్లా నిరాకరించారు.

షేక్‌అబ్దుల్లా, తమ కుమారుడు డాక్టర్ ఫరూక్‌అబ్దుల్లా, ఇతర నాయకులతో కలసి ఉదయం 5 గంటలకు మీనంబాకం విమానాశ్రయంలో దిగారు. కొంతసేపు నిశ్శాంతితినుకొని కారులో క్లీర్వాక్‌లోని కల్కిగార్డెన్సుకు వెళ్ళారు.

అంతకుముందు జనసంఘం సభ్యులు, వారి మిత్రులు పలువురు దాదాపు రెండువందలమంది పార్టీ పతాకాలతో షేక్ అబ్దుల్లాకు వ్యతిరేకముగా నిదాదాలు చేశారు.

సరిగా 8–15 లకు శ్రీ సి. రాజగోపాలాచారి క్లీర్వాక్‌గార్డెన్సుకు వచ్చారు. తరువాత ఇద్దరు వాయకులుమధ్య సమావేశము మూడు గంటలసేపు జరిగింది.

సమావేశానంతరం షేక్‌అబ్దుల్లా పత్రికా ప్రతినిధులను కలుసుకొని తయారుచేసి వుంచిన ఒక ప్రకటనపాఠం చదివారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది: "రాజాజీని నేత్రు తుల్యులుగా భావిస్తాను నేను. నగరానికి ఇది నా ప్రథమ సందర్శనము. వారికి నా సమస్కారములు అందజేసుకున్నాను.

ఆరుమరలేకుండా ఒకరి అభిప్రాయాలు మరొకరము తెలుసుకున్నాము. చాలాకాలమైన తరువాత కలుసుకుంటున్నందున చాలానిషయాలను చర్చించుకోవలసి సహజము. కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు మా ఇద్దరి అభిప్రాయాలు ఒకరితో యి. ఈవ్యవహారములో పరిష్కార మార్గము ఏదైనా అది భారత పాకిస్తాన్‌లలో ఏ రాజ్యానికిగాని సంపూర్ణవిజయం లభించిందనే భావాన్ని కల్పించేదిగా వుండరుకుండా, కాశ్మీరు ప్రజలకు గౌరవభంగము వాటిల్లనివిధంగా వుండటము అవసరమని మేము అనుకున్నాము.

అటువంటి పరిష్కారమార్గాన్ని సాధించడము కష్టమనిగాని, ఆచరణలో పెట్టడము అసాధ్యమనిగానిమేము ఇద్దరము అనుకోవడములేదు. అది సాధ్యమని ఆచరణదక్షమని అనుకుంటున్నాము. నేను ఢిల్లీకి వెడుతున్నాను. ప్రధానమంత్రిని ఇతర నాయకులను కలుసుకుంటాను.

భారతదేశము పాకిస్తాన్‌లు శత్రువులుగా వుండరాదని, ఉభయులు స్నేహముగా వుండటము తప్పని సరియని లేకపోతే ఉభయులు నాశనమౌతారనే విషయంలో రాజాజీ పూర్తిగా నికీభవిస్తున్నారు. అదే సంభవిస్తే కాశ్మీర్ ఆత్మరక్ష చేసుకోజాలదు."

(ప్రకటనను చదివిన తరువాత షేక్‌అబ్దుల్లా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారమునకు ఏదైనా నిర్దుష్టమైన ప్రతిపాదనను చర్చించారా అని అడుగగా "ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతోను, ఇతర నాయకులతోను ఇంకా చర్చించవలసివున్నందున ప్రస్తుతానికి వివరాల్లోకి పోదలచుకోలేదని" షేక్‌అబ్దుల్లా అన్నారు.

కాశ్మీర్ స్వతంత్రముగా వుండాలా లేక భారతదేశములోగాని పాకిస్తాన్‌లోగాని కలవాలా అనే విషయమై విస్తృతయోజన ఓటింగ్ నడ్డతిన కాశ్మీర్‌లో ఎన్నికలు జరిపాలని రాజాజీచేసిన సూచనగూర్చి అడుగగా "దీనిని కూడా పరిశీలించవలసివున్నది. అయితే ఇందులో కొన్ని మెలికలు వున్నాయి" అని షేక్ సాహెబ్ చెప్పారు.

"షేక్‌అబ్దుల్లా తన భావాలను ప్రజల ముందు వుంచి నూతన ఏర్పాటులో మెజారిటీ సంపాదించుకోవచ్చును. అప్పుడు భారతదేశానికి గాని పాకిస్తాన్‌కుగాని ఆక్షేపించే అవకాశము వుండదు." అని రాజాజీ ఇటీవల ఒక వ్యాసములో పేర్కొన్నారు.

నిర్దుష్టమైన ప్రతిపాదనను ఏదైనా చర్చించారా అని మరలఅడుగగా స్పష్టంగా సమాధానము ఇవ్వడానికి షేక్ అబ్దుల్లా నిరాకరించారు.

చర్చలు ముగిసిన తరువాత కొద్దిమంది జాతీయ ముస్లిములు షేక్ అబ్దుల్లాను కలుసుకున్నారు.

మద్రాస్‌లో మతసామరస్యము సంపూర్ణముగా వుందని అయితే ముస్లిములకు నాయకత్వమే లోపముగా కనిపిస్తోందనీ, అఖిల భారత ప్రాతిపదికపైన నాయకత్వము స్వీకరించాలని అబ్దుల్లాకు జాతీయ ముస్లిములు విన్నవించారు.

ప్రస్తుతము కాశ్మీరు సమస్యలో నిమగ్నమై వున్నామనీ, అదీగాక కాశ్మీర్ సమస్య సరసముగా పరిష్కారమైనప్పుడు భారతదేశములోను, పాకిస్తాన్‌లోగూడా హిందూ ముస్లిం సమస్య సామరస్యంగా పరిష్కారము కాగలదని షేక్ అబ్దుల్లా వారికి చెప్పినట్లు తెలుస్తోంది.

తాము ఏదేశములో వుంటున్నారో ఆ దేశానికి విధేయులుగా వుండవలసిందిగా వచ్చినవారికి షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు.

విందు అయిన తరువాత షేక్ అబ్దుల్లా విమానాశ్రయానికి బయలుదేరి వెళ్ళారు.

భావేకు ఆహ్వానం

"కాశ్మీరువిషయమై జరిగే ఏ నిర్ణయమైనా ఉభయదేశాలకూ అంగీకారం కావటం చాలదు; ఆ రాష్ట్రప్రజల అభిమతాన్నికూడా లెక్కలోకి తీసికొనేదై వుండాలి" అని కాశ్మీరు నాయకుడు షేక్ అబ్దుల్లా నేటి ఉదయం ఇక్కడ విమానాశ్రయంవద్ద విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఒకప్పుడు పాకిస్తాన్ కాశ్మీర్‌ను ఇండియాలో కలిసిపోయేట్లు చెయ్యగలుగుతుందా అన్న విలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ, "తప్పు కలవైనా చేస్తారు. ఆర్థికజ్ఞుడు పాకిస్తాన్ ఆ తప్పు చెయ్యకుండా ఉన్నట్లయితే నేటి పరిస్థితులు మరోవిధంగా ఉండేవని" అయిన అన్నారు.

తా నింతవరకు భారతీయ నాయకులతో జరిపిన చర్చలు "చాలా సంతృప్తికరం" గా ఉన్నాయని, ఉభయదేశాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించటమే తన ఆశయమని షేక్ అబ్దుల్లా చెప్పారు. "అలాంటి పరిస్థితి నెలకొల్పబడినపుడే ఇక్కడ శాంతి సాధన సంభవమని ఆయన అన్నారు. కాశ్మీరు సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని అబ్దుల్లా సూచించారు.

జనవాక్య సేకరణ వలన ఉభయ వర్గాలకు అంగీకారమైన ఒప్పందం కుదురుతుందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, "కేవలం జనవాక్య సేకరణతోనే నా ఆలోచనా కార్యక్రమం ఆగదు. కాశ్మీరు ప్రజల భావాలను లెక్కలోకి తీసికొంటూ, ఉభయదేశాల మధ్య స్నేహభావం పెంపొందటానికి పనికివచ్చే అంత మేదైనా నాకువాలును" అన్నారు అబ్దుల్లా.

తాను పాకిస్తాన్ పర్యటించే విషయమై "స్పష్టంగా ఏమీ చెప్పలేను; ఇంతవరకు ఎలాంటి కార్యక్రమమూ రూపొందించుకోలేదు" అన్నారు.

కాశ్మీరులో ఇంతవరకు జరిగిన అభివృద్ధి శాంతి సాధనల చాటున ఏదో రాజకీయ దోరణి ఉన్నదనే అభిప్రాయం కల్గించేదిగా ఉన్నదన్నారు.

తన రాజకీయ భవిష్యత్తు విషయమై ప్రస్తావిస్తూ, తాను కాశ్మీరు రాజకీయాలలో నిమగ్నమై ఉన్నట్లు అంగీకరించారు. పరిపాలనా రంగం వైపు దృష్టిని మరల్చే అభిప్రాయం తమకు లేదన్నారు.

ఇటీవలనే తాను ఆచార్య వినోబా భావేతో జరిపిన చర్చలు "అత్యంతకరంగా, ఫలప్రదంగా" ఉన్నాయన్నారు.

శ్రీ భావేతో ఆధ్యాత్మిక విషయాలే గాక, పాకిస్తాన్—ఇండియాల మధ్య సత్సంబంధాలు పెంపొందేందుకు ఆచార్యజీ చేస్తున్న కృషి విషయం కూడా చర్చించినట్లు తెలిపారు. ఒకమారు కాశ్మీరుకు రమ్మని శ్రీ భావేను తాను ఆహ్వానించినట్లు, కాని, అది ఆరు నెలల వరకు సాధ్యపడక పోవచ్చునని శ్రీ భావే అన్నట్లు అబ్దుల్లా చెప్పారు.

"శ్రీ నెహ్రూతో మళ్లీ చర్చలు జరుపుతారా ?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా "ఎందుకు జరపగూడదు ? నేను ఆయన అతిథిని" అని అబ్దుల్లా బదులు చెప్పారు.

"మద్రాసు నగరం కొత్తవారికి ఎప్పుడూ ఆహ్వానం ఇస్తుంది" అని నవ్వుతూ అన్నారు.



చర్చలకు ముందు రాజాజీతో షేక్ అబ్దుల్లా.

4-వ ఆర్థిక సంఘం

రాజమన్నార్ అధ్యక్షత

న్యూఢిల్లీ, మే 5:— మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్‌ను చతుర్థ ఆర్థిక సంఘానికి (ఫైనాన్స్‌కమిషన్) అధ్యక్షునిగా నియమించారు.

రాజ్యాంగంలోని 280 అధికరణాన్ని అనుసరించి రాష్ట్రపతి ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయానికి సంబంధించిన ప్రకటనను ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు పార్లమెంటు ఉభయసభలకు సమర్పించారు.

ఈ సంఘం 1966-67 సంవత్సరపు బడ్జెట్టు రచనకు చాలా ముందుగానే తన నివేదికను సమర్పిస్తుందని అనుకుంటున్నారు.

సంఘంలోని సభ్యులు: (1) ఉత్తర ప్రదేశ్ మాజీమంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌబ్ (2) శ్రీ డి. జి. కర్వే-రిటైర్డ్ డెప్యూటీ గవర్నరు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (3) శ్రీ భాబతోష్ దత్తా-డి. పి ఐ వర్సిటీ బెంగాల్ (4) శ్రీ పి. వి. మాథ్యూ-ఆర్థికమంత్రిత్వ శాఖలో నిత్యత్వ కార్యదర్శి ఈయన సంఘానికి శాశ్వత-కార్యదర్శి

అధ్యక్షుడు, ఇతర సభ్యులు తత్వరిలో తమ పదవులను స్వీకరిస్తారని అనుకుంటున్నారు.

కాశ్మీర్ : ఢాంట్ తో భూటో, ఝూల చర్చలు

సమితి కార్యాలయం న్యూయార్, మే 5: కాశ్మీర్ సమస్యను చర్చించటానికి భద్రతా మండలి నేటి మధ్యాహ్నం (19–00 జి. ఎం. టి. భారత కాలమానం మే 6 ఉదయం 3 గంటలకు) సమావేశ మవుతున్నది.

ఇదిలా ఉండగా కాశ్మీర్ సమస్య భద్రతా మండలిలో చర్చకు వచ్చినప్పుడు తాము ఎలాంటి వైఖరిని అనుసరించవలసింది నిర్ణయించుకోలేక పాకిస్తాన్ పాశ్చాత్య మిత్రులు పెద్ద సంకట పరిస్థితిలో పడ్డట్టు తెలుస్తున్నది.

శ్రీ భూటో, శ్రీ సి. ఎస్. ఝూలు సమితి కార్యదర్శి ఊథాంట్‌తో నేడు వేరు వేరుగా సంప్రదింపులు జరిపారు. కాశ్మీర్ పై చర్చలో శ్రీ ఝూ శ్రీ చాగ్లాకు సహాయంగా ఉంటారు.

ఈమాసం మండలి అధ్యక్షుడు ఎం. రోజర్‌సేడో ((ఫ్రాన్స్) యీ ఉదయం పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ ఆలీ భూటోతోను, అటు తరువాత భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాతోను సంప్రదింపులు జరిపారు.

రేపటి సమావేశం, మార్చి 20 నాటి మండలి సమావేశానికి తరువాయిగా నడుస్తుంది.

మార్చి 20 న జరిగిన భద్రతామండలి సమావేశం, భారత్ కోర్కె మేరకు వాయిదా పడ్డది. పాకిస్తాన్ చెప్పుచేతల్లో ఉండటం తనకు సాధ్యంకాదనీ, చర్చను మే మొదటివారంవరకు వాయిదావేస్తే తప్పు తగినంత ప్రతినిధ్యాన్ని మార్చుకోటానికి వీలుండదనీ భారతదేశం అప్పట్లో వాదించి ఉంది. అధిక సంఖ్యాకులుగా ఉన్న పాశ్చాత్య రాజ్యాలు, యిక విధిలేక యీ కోర్కెకు ఒప్పుకోవలసి వచ్చింది.

షేక్‌అబ్దుల్లా విడుదల అవుతారని అప్పుడు ఎవరూ ఊహించలేకపోయారు.

అయితే ఆయన, తరువాత చేసిన ప్రకటనలు మండలిలోని భారతప్రతినిధికి కొంతవరకు యిరకాటంగా పరిణమించే అవకాశం ఉన్నప్పటికీ షేక్‌అబ్దుల్లా విడుదల ఒక్కటే సగం పాకిస్తాన్‌వాదాన్ని కొట్టివేసినట్లు అయింది. ఈ పరిస్థితిలో పాకిస్తాన్‌గాని, వారి మిత్రులుగానివిడి నాటకనిర్ణయానికిరానటానికి సతమత మవుతున్నట్లు కనిపిస్తున్నది.

షేక్‌అబ్దుల్లా ప్రసంగాలలో తమకు అనుకూలంగా ఉన్న భాగాలను శ్రీ భూటో, పాకిస్తాన్ ప్రభుత్వముగూడా యిక్కడి రాజకీయ వర్గాల్లో ప్రచారం చేస్తున్నప్పటికీ యింత చేస్తే షేక్ అబ్దుల్లా తమను బలపరుస్తాడో లేదోనని వారు గుంజాటన పడుతున్నారు.

స్వతంత్ర కాశ్మీర్‌కు అమెరికా మద్దతు

పాశ్చాత్యదేశాలు, ముఖ్యంగా అమెరికా స్వతంత్ర కాశ్మీర్‌ను యీ సమస్యను పరిష్కారమార్గంగా భావిస్తున్నది. పైగా దీని వల్ల ఒకవిధమైన రాజకీయ సౌలభ్యాలు ఉన్నాయనీ, ఉత్తరోత్తరా తానక్కడ ప్రవేశించటానికి స్థావరం లభిస్తుందనీగూడా అమెరికా అభిస్తున్నట్లు తోస్తున్నది. అయితే యీ ప్రతిపాదనను భారతదేశం ఆమోదించదని బలంగా అభిప్రాయాన్ని ప్రచారం చేయటానికి ఏ మాత్రం ప్రయత్నం జరిగినా రాజకీయ రంగంలో చాలా తీవ్ర పరిణామాలు ఉత్పన్న మవుతాయనిగూడా పాశ్చాత్యులు గుర్తిస్తున్నారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

న్యూఢిల్లీ, మే 4: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు రేటు వివరాలను ఒకవారంలోగా ప్రకటించగలమని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో వెల్లడించారు. హెచ్చు రేటు 1964 ఫిబ్రవరి ఒకటవతేదీ నుంచి అమలునకు తీసుకొని రాబడగలరనికూడా ఆయన తెలియజేశారు.

కరువుభత్యం హెచ్చింపు కోటాలో అధికంగానే వుంటగలదని రూఢిగా తెలియవచ్చింది.

నిత్యజీవితావసరవస్తువుల ధరలు పెరిగిన వనడంలో సందేహంలేదని ఆయన అన్నారు అయితే తన చిక్కులు, జీవితవ్యయం పెరుగుదలకు పరిహారంగా ఇతర సదుపాయాలు కలుగజెయ్యడానికి అవసర నిధులను సమకూర్చుకొనడం ఎలా? రాష్ట్రాలను కూడగట్టుకొనడం ఎలా? అవేనన్నారు.

జీవితవ్యయ ప్రమాణం పెరుగుదలను పూర్తిగా రద్దుచేయడం సాధ్యమయ్యేపనికాదని స్పష్టంగా చెప్పారు. రెండవ వేతననిర్ణాయక సంఘంకూడా దీనిని సూచించివుండలేదన్నారు.

ధరలు పెరుగుతున్న సందర్భంలో ఒత్తిడి తేవడం ఒక్కటే ప్రత్యక్ష పరిష్కారమార్గంగా కనిపిస్తున్నదన్నారు.

పౌరోగ్య సదుపాయాలు, సాంఘిక భద్రతసౌకర్యాలు కలుగచెయ్యడంవంటి పరోక్ష విధానాలుకూడా అవలంబించదగినవన్నారు. అయితే ఇందుకు ఇతరశాఖల ఆమోదం ప్రణాళికాసంఘం ఆమోదం అవసరమై వుంటవన్నారు.

పెన్షనర్ల గురించి ఏమీ హామీ యివ్వలేదు. కాని వారిని దృష్టిలో వుంచుకొనగలనని మాత్రం చెప్పగలనన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వాల సంపూర్ణ సహకారం అవసరమన్నారు.

కరువుభత్యం హెచ్చింపుచేయడం బదులు ఇతర విధాలుగా ధరల పెరుగుదలకు పరిహారం చూపడం విషయమై అధికారుల సంఘం పరిశీలనలు జరుపుతున్నదని, ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేకపోయిందన్నారు.

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ (స్వతంత్రుడు), శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) జీవితవ్యయం పెరుగుదలగురించి, కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం గురించి తెచ్చిన చర్చలో శ్రీ కృష్ణమాచారి చొరవ చేసుకొని మాట్లాడుతూ పై విషయాలు వెల్లడించారు. పంచవర్ష ప్రణాళికల అమలులో సమాజ లక్ష్యాలు ముఖ్యమై నవన్నారు.

ఇంతకుముందు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ మాట్లాడుతూ ధరలను తగ్గించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదన్నారు.

ఈజిప్టు అనుభవం

శ్రీ నాథ్‌పాయ్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్నదేశాలలో ధరలు పెరగకతప్పదనేపొరను ఖండించారు. సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌కూడా అభివృద్ధి చెందుతున్న దేశమే అంటూ అద్భుత కొలెట్టుధర కొలిది సంవత్సరాలుగా నిలకడగా వున్నదన్నారు.

1962 ఏప్రిల్‌నుంచి హెచ్చు కరవుభత్యం లెక్కకట్టి మరాట యివ్వాలని శ్రీ ఆనందస్ సంబియార్ (కమూనిస్టు) అన్నారు.

సామర్లకోట రైల్వే వంతెనక్రింద ప్రేలుడు

కాకినాడ, మే 4: సామర్లకోట రైల్వే క్రాసింగ్ వంతెనక్రింద త్రవ్వకం పనిచేస్తున్న రైల్వే కార్మికుడు ఒకడు, హఠాత్తుగా మందుగుండు పేలినందున త్రీవంగా గాయపడ్డాడు, ఇక్కడ పని చేస్తున్న సుమారు 30 మంది పనివారు, మందుగుండు ప్రేలిన మోత వినగానే ఎక్కడివారక్కడ పారిపోయి, గాయపడకుండా తప్పించుకున్నారు.

గాయపడిన పి. ధర్మరాజు(భూపాలపట్నం) బొటనవేలు పోయింది. అతనిని ఇక్కడ జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

హెచ్ ఎఫ్-24 విమానాల ఇంజన్ల సమస్య

అమెరికా సహాయంతో పరిష్కారం కాగల సూచన

న్యూఢిల్లీ, మే 5:

హెచ్ ఎఫ్-24 రకం జెట్ ఫైటర్ విమానానికి ఇంజన్లను తయారుచేయడంలో, నిర్మించడంలో అమెరికా సహాయం లభించగల సూచనలు కన్పిస్తున్నాయి అంతేగాక ఎఫ్-104 రకం ఫైటర్ విమానాల ఉత్పత్తికిగూడా ఒక కర్మాగారాన్ని నిర్మించుకునేందుకు వీలుగా భారత్‌కు సహాయం చెయ్యడానికి ఇంకొకరు ముందుకు వస్తున్నట్లు తెలుస్తున్నది.

హెచ్ ఎఫ్-24 విమానాలకు పనికివచ్చే ఇంజన్లను తయారుచేసి ఇవ్వడం విషయంలో యునైటెడ్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ సహాయం చేసి నంటున్నది. ఈ విషయమై శ్రీ చవాన్ అమెరికాకు వెళ్లినప్పుడు సవివరమైన మంతనాలు జరగగలవని తెలియవస్తున్నది.

రష్యా సహకారంతో 'మిగ్' విమానాలను నిర్మించుకున్నా, హెచ్ ఎఫ్-24 రకం ఆధారంగా సర్వ వాతావరణ విమానాన్ని జెట్ ఫైటర్‌ను నిర్మించుకోవడం కూడా మంచిదని భారత ప్రభుత్వం భావిస్తున్నది. పాశ్చాత్య రాజ్యాలలో వారుగూడా ఈ ఆలోచనను బలపరుస్తున్నారు. ఇప్పుడు ఈ సహాయం ప్రతిపాదనలు వచ్చిందేనని తెలుస్తున్నది. అంతేగాక భారతప్రభుత్వం అమెరికా ప్రభుత్వాల మధ్య ఈ వ్యవహారం పై ఒప్పందం కుదిరితే, ఈ ఇంజన్ల ప్రాజెక్టుకు తమెరికా ప్రభుత్వం సహాయం చేయవచ్చునని గూడా తెలుస్తున్నది.

లాక్‌హీడ్ కంపెనీవారు ఎఫ్-140 రకం ఫైటర్ విమానాలను నిర్మించగల కర్మాగారాన్ని నిర్మించి ఇస్తామంటున్నారు. ఈ ప్రతిపాదనగూడా రక్షణ మంత్రిత్వశాఖ పరిశీలనలో వుంది. ఇందులోవున్న సాంకేతికాలు ఇందులోవున్న డబ్బుకు సంబంధించిన చిక్కులు కొన్ని ఈ సందర్భంలో ఉన్నతిల్లుతున్నందువల్ల అధికారులు కొంత చికాకుపడుతున్నారు.

ఏమైనా భారత విమానబలం ఇప్పుడు హెచ్ ఎఫ్-24 రకాల విమానాలను కొంటున్నది. (వాయిస్)

టారిఫ్ సుంకాల తగ్గింపు సమస్య

జనీవాలో మంతనాలు

జనీవా, మే 5: కెనెడీ ప్రారంభించిన టారిఫ్‌సుంకాల తగ్గింపు ఉద్యమాన్ని గురించిన మంతనాలు నిన్న ఇవ్వట ప్రారంభమైనాయి. ఈ మంతనాలు మంచి వాతావరణంలో ప్రారంభమైనట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ మంతనాలలో 'గాట్' ఒప్పందానికి సంబంధించిన రాజ్యాలలో 20 రాజ్యాల మంత్రులు, 37 రాజ్యాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులు

కరువుభత్యం హెచ్చింపుకు కృషి చేయగలనని ఆర్థికమంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 5: భారత్–చీనాల్, సరిహద్దులనుంచి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు.



ప్రత్యేకతతో వేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 631 TL Greens' Advtg.

రీసర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్

(రక్షణ మంత్రిత్వ శాఖ)

రీసర్చ్ అండ్ డెవలప్‌మెంటు నిధి ఏప్పాట్లిష్‌మెంట్స్/లేబొరేటరీ యందు క్రింది తాత్కాలిక కాలంలో పని చేయుటకు (ఎ) భారత పౌరుల నుండి లేక (బి) నిక్కం ప్రజలనుండి, (సి) లేక నేపాల్ లేక భూటాన్ దేశీయుల నుండి లేక (డి) టిబెట్టు నుండి 1962జనవరి 1వ తేది, అంతకుముందుగాని శరణార్థులుగా ఇండియాలో స్థిర పడవచ్చిన వారు, లేక (ఇ) భారత సంతతికి చెంది ఇండియాలో స్థిరపడదలచి పాకిస్థాన్‌నుండి వచ్చిన వారినుండి దరఖాస్తులు స్వీకరించబడును. కేటగరీలు(ఎ)మరియు(బి)లప్ప మిగిలిన అభ్యర్థులు ఇండియా ప్రభుత్వమునే జారి చేయబడిన యోగ్యత పత్రములు పొందియుండవలెను. కొన్ని కాలీలు షెడ్యూల్డు కులము / తెగల అభ్యర్థులకు కేటాయించబడినవి. యోగ్యతలు గల షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులు అధికమనో ఖాళీలు లిజర్వు చేయనివిగా భావింపబడును. ఏయో పరిమితులులఆయా ఖాళీలకు ఎదురుగా చూపిన విధముగ నుండును. ఇండియాలో పూర్వపు పోర్చుగీసు వారి అధినములో నుండిన గోవా, డామన్, మరియు దయ్యాలకు చెందిన అభ్యర్థులకు 3 సంవత్సరములు, మరియు షెడ్యూల్డు కులము / తెగల అభ్యర్థులకు వయోపరిమితిలో 5 సంవత్సరములుసడలింపు చూపబడును.(ప్రత్యేక యోగ్యతలగల అభ్యర్థులకు ఎక్కువవేతనముతో ప్రారంభింపబడును. ఎన్నికైన అభ్యర్థులు ఇండియాలో మరియు ఫీల్డు సర్వీసులో యెచ్చటనైన నియమింపబడుటకు అవకాశము కలదు.

I. జోధ్‌పూర్, డిఫెన్సు లేబరేటరీ :—

1. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు—6 (ఒక ఖాళీషెడ్యూల్డుకులముల అభ్యర్థికి కేటాయించినది) జీతము. రూ. 325—15—475— ఇబి—20— 575. వయస్సు 18—35 సం. లు. అర్హతలు. 1. ఖాళీకి ఫిజియాలజీ /బయోకెమిస్ట్రీ / సైకాలజీలో కనిసము రెండవ తరగతి ఎం. ఎస్‌సి., బి.ఎస్‌సి లో కెమిస్ట్రీగాని ఫిజిక్సుగాని ఒక సబ్జక్టుగా ఉండిన అదన పరిగణన ఆగును. 1 ఖాళీ కి: ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో ఎం. ఎస్‌సి., టెక్., లేక పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా మరియు హిస్టాలజీ మరియుఫిజియాలజీలో ఇన్‌స్ట్రుమెంటేషన్ పనులందు ప్రాక్టికల్ అనుభవము. 1 ఖాళీకి కెమిస్ట్రీలో పనినిమ రెండవతరగతి ఎం.ఎస్‌సి., సైనిథెటిక్ సబ్జక్టులో ఒక యేడది రిసర్చి అనుభవము. 1 ఖాళీకి: కనిసము రెండవ తరగతి బి.ఎస్‌సి., సైంటిఫిక్ టిబరేటరు మరియు డాకుమెంట్ల క్లాసిఫికేషన్—కేటలాగింగు నందు ముఖ్యంగా లైబ్రరీ టెక్నిషియనింగు లేక సైంటిఫిక్ అండ్ టెక్నికల్ లైబ్రరీ మేనేజిమెంటులో కొంత అనుభవము (ii) ఇంగ్లీషు గాక కనిసము మరొక విదేశీయ భాష పరిజ్ఞానము ఉండవలసినది. 1 ఖాళీకి: ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్‌లో కనిసము రెండవ తరగతి ఎం. ఎస్. సి. లేక దానికి సమానము మరియు ఒక యేడాది ఎలెక్ట్రానిక్స్ లేక పోలర్ ఎనర్జీయందు అనుభవము. 1 ఖాళీకి కనిసము ఎం. ఎస్. సి ఫిజిక్స్ రెండవ తరగతి మరియు రేడియో ఫిజిక్సు లేక ఎలెక్ట్రానిక్స్ ప్రత్యేక సబ్జక్టుగాను, లేక కెలికమ్యూనికేషన్ ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగునందు డిగ్రీ ఉంటూ, ఆపనులందు ఒకేడాదిఅనుభవము (ప్రత్యేకార్హత

2. 1వ గ్రేడ్ జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు 10 :(షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు 6, షెడ్యూల్డు తెగకు 2 ఖాళీలు కేటాయించినవి.) జీతం రు.210—10—290—15—320—ఇబి—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: ఫిజిక్స్ / కెమిస్ట్రీలో ఎం. ఎస్. సి. మరియు ఆర్గానిక్ లేక ఫిజికల్ కెమిస్ట్రీ ప్రత్యేకసబ్జక్టు / ఎలెక్ట్రానిక్స్ ఫిజిక్స్ లేక రేడియో ఫిజిక్స్ ప్రత్యేక సబ్జక్టుగా ఉండి ఉండవలెను. లేక రేడియో ఇంజనీరింగు/మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా మరియు గుర్తింపబడిన సంస్థలో ఇందుకు సంబంధించిన పనిలో 5 వీండ్లు అనుభవము. ఆర్గానిక్/ఫిజికల్ / కెమిస్ట్రీయందు కొంత రిసెర్చి అనుభవము ఉండదగినవి.

II. డిఫీ, పూనా, రిసర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంటు (ఇంజినీర్స్)కు

1. ఫోర్మెన్ 3. (ఒక ఖాళీ షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు కేటాయించినది.) జీతము రు. 450—25—575. వయసు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిగ్రీ. ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంటు అండ్ స్టోర్స్ ఉత్పత్తి మరియు తని పనులందు రెండు వీండ్ల అనుభవము.

2. అసిస్టెంటు ఫోర్మెన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు కేటాయించినది.) జీతము రు. 370—20—450 25—500. వయస్సు: 18—25 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ, ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంటు మరియు స్టోర్స్ ఉత్పత్తి మరియు తని పనులందు కొంత అనుభవము వుండవలెను.

3. I గ్రేడ్ ఫోర్మెన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల అభ్యర్థికి కేటాయింపు) జీతము రు. 335—15—485. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగు డిగ్రీ.

4. II గ్రేడ్ ఫోర్మెన్2.(ఒకఖాళీషెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయించినది.) జీతము రు. 250—10—290—15—380. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమా. ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్స్ ఉత్పత్తి మరియు తనికీ ఎక్విప్‌మెంటు మరియుస్టోర్స్ ఉత్పత్తి మరియు పనులందు కనిసము 3 వీండ్ల అనుభవము.

5. I గ్రేడ్ డ్రాఫ్ట్స్‌మన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల/కులము అభ్యర్థులకు కేటాయించినది) జీతము రు. 335—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ. డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 3 వీండ్ల అనుభవము/మెకానికల్ / ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిప్లొమా. 5 వీండ్ల అనుభవము.

6. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు—9 (షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయించినవి) జీతము: రూ. 325—15—475— ఇబి—20— 575. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్—ఎలెక్ట్రికల్ సివిల్ ఇంజనీరింగు— మెట్రాలజియందు డిగ్రీ., ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్సు ఉత్పత్తి మరియు తనికీయందు అనుభవము. లేక మెకానికల్/ఎలెక్ట్రికల్ / సివిల్ ఇంజనీరింగు / మెట్రాలజీలో డిప్లొమాతో తగినంత మంచి అనుభవము.

7. జూనియర్ సైంటిఫిక్ 1 గ్రేడ్ అసిస్టెంట్లు:—10. (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయింపైనవి) జీతము రు. 210—10—290—15—320—ఇ బి 15—425. వయస్సు 18—35 సం. లు. అర్హతలు మెకానికల్/సివిల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమాతో వంతెనల డిజైన్, మరియు నిర్మాణము పనులందు కొంత అనుభవము.

8. IIవ గ్రేడ్ డ్రాఫ్ట్‌మన్ 5. (షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఖాళీ కేటాయింపు అయినది) జీతము: రు. 205—7—240—8—280. వయస్సు: 18—35 సం. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమా మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌తో 2 వీండ్ల అనుభవము.

9. III గ్రేడ్ డ్రాఫ్ట్‌మన్ 17.(షెడ్యూల్డు కులము అభ్యర్థులకు మూడు ఖాళీలున్నూ, షెడ్యూల్డు తెగ అభ్యర్థులకు వాటున్న ఖాళీలున్నూ కేటాయింపైనవి) జీతము రు. 150 5—175—6—205—ఇబి—7—240 వయస్సు: 18—35 సం. లు. అర్హతలు మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు డిప్లొమా/మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌తో అనుభవము.

10. (కేటర్లు 11.(షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు మూడు ఖాళీలున్నూ, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రెండు ఖాళీలున్నూ కేటాయింపైనవి.) జీతము రు. 110—4—150—ఇబి—4—170—5—180—5 200. వయస్సు: 18—25 సం. లు. అర్హతలు: మెట్రిక్ మరియు క్రోసింగులో అనుభవము. డ్రాఫ్ట్‌మన్ షిప్‌లో టేబర్ మినిస్ట్రీ (డిజిన అండ్ టి)కి అనుబంధమైన వివిధ క్రోసింగ్ సెంటర్లనుండి డ్రాఫ్ట్‌మన్ షిప్ సర్టిఫికేటు/డిప్లొమాకు ప్రాధాన్యత చూపబడును.

11. జూనియర్ సైంటిఫిక్ II గ్రేడ్ అసిస్టెంటు 1. జీతము: రు. 150—5—160—8—240—ఇబి—8—280 —10—300. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/సివిల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు మెట్రాలజీలో డిప్లొమా.

III బెంగుళూరు, ఎలెక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంటు:

1. ఫోర్మెన్ 14.(ఒక ఖాళీ షెడ్యూల్డు తెగలకు, మూడు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయింపైనవి) జీతము. రు. 450 25—575. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: టెలికం/ఎలెక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్) లేక ఎం ఇ (టెక్) లేక ఎం. టెక్ (ఎలెక్ట్ర)/ఎం. ఇ. (ఎలెక్ట్ర)లో అదే పనిలో 5 యేండ్ల అనుభవము లేక రాడార్ డెవలప్‌మెంటు/రిసర్చి పని లేక గుర్తింపబడిన సంస్థలో ఎలెక్ట్రానిక్స్ ఎక్విప్‌మెంటు/కాంపొనెంట్స్ డిజైన్ మరియు డెవలప్‌మెంటు పనులలో అనుభవము. రెండు ఖాళీలకు డాకూమెంటేషన్ పనులందు అనుభవము అదన అర్హతగా భావింపబడును. మెకానికల్ ఇంజనీరింగ్‌లో మొదటి లేక రెండవ తరగతి (గ్రాడ్యుయేటుకు లేక సైన్సు డిగ్రీ కూడా పొందియున్నవారు ప్రాధాన్యత చూపబడును.

2. అసిస్టెంటు ఫోర్మెన్ 6.(షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండుఖాళీలున్ను కేటాయింపైనది) జీతము: రు. 370—20—450—25—500. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/టెలికం/ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్)/ఇన్(స్ట్రుమెంటేషన్) లేక మొదటి తరగతి ఎం. ఎస్. సి. ఫిజిక్స్‌లో వైర్‌లెస్ ప్రత్యేక సబ్జక్టుగాను, గుర్తింపబడిన సంస్థయందు రేడియో కమ్యూనికేషన్‌లో రిసర్చి మరియు డెవలప్‌మెంటు పనులందు ప్రాక్టికల్ అనుభవము లేక టెలికం షేప్టిప్‌మెంటు కేబిల్ జేవన్ మరియు మెజర్‌మెంటు పనులందు లేక ఎలెక్ట్రానిక్స్ పనులందు టెలిఫోన్స్, స్విచ్ బోర్డు ఆపరేటర్ ఎక్విప్‌మెంట్, కేబిల్ అండ్ టెలిగ్రాఫ్ ఎక్విప్‌మెంటునందు అనుభవము లేక మెకానికల్ ఇంజనీరింగ్ పనులందు ఎలెక్ట్రానిక్ ఎక్విప్‌మెంటు/కాంపొనెంట్స్ రూపొందించుటలో తగినంత పరిజ్ఞానము.

3.గ్రేడ్ I(డ్రాఫ్ట్‌మన్ 7. (షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండుఖాళీలున్ను కేటాయింపైనవి) జీతము: రు. 335—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్/మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌నందు డిగ్రీతో కూడా (డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 3 వీండ్ల అనుభవము. లేక మెకానికల్/ఎలెక్ట్రికల్/ఆటోమొబైల్ ఇంజనీరింగు మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 5 యేండ్ల అనుభవము.

4. ఫోర్మెన్ 3. (షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండు ఖాళీలున్ను కేటాయింపైనది) జీతము: రు. 370—20—450—25—500. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్)/ఇన్(స్ట్రుమెంటేషన్) లేక మొదటి తరగతి ఎం. ఎస్. సి. ఫిజిక్స్‌లో వైర్‌లెస్ ప్రత్యేక సబ్జక్టుగాను, గుర్తింపబడిన సంస్థయందు రేడియో కమ్యూనికేషన్‌లో రిసర్చి మరియు డెవలప్‌మెంటు పనులందు (ప్రాక్టికల్ అనుభవము లేక టెలికం షేప్టిప్‌మెంటు కేబిల్ జేవన్ మరియు మెజర్‌మెంటు పనులందు లేక ఎలెక్ట్రానిక్స్ పనులందు టెలిఫోన్స్, స్విచ్ బోర్డు ఆపరేటర్ ఎక్విప్‌మెంట్, కేబిల్ అండ్ టెలిగ్రాఫ్ ఎక్విప్‌మెంటునందు అనుభవము లేక మెకానికల్ ఇంజనీరింగ్ పనులందు ఎలెక్ట్రానిక్ ఎక్విప్‌మెంటు/కాంపొనెంట్స్ రూపొందించుటలో తగినంత పరిజ్ఞానము.

3. I గ్రేడ్ ఫోర్మెన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల అభ్యర్థికి కేటాయింపు) జీతము రు. 335—15—485. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగు డిగ్రీ.

4. II గ్రేడ్ ఫోర్మెన్2.(ఒకఖాళీషెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయింపైనది.) జీతము రు. 250—10—290—15—380. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమా. ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్స్ ఉత్పత్తి మరియు తనికీ ఎక్విప్‌మెంటు మరియుస్టోర్స్ ఉత్పత్తి మరియు పనులందు కనిసము 3 వీండ్ల అనుభవము.

5. I గ్రేడ్ డ్రాఫ్ట్‌మన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల/కులము అభ్యర్థులకు కేటాయింపైనది) జీతము రు. 335—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ. డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 3 వీండ్ల అనుభవము/మెకానికల్ / ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిప్లొమా. 5 వీండ్ల అనుభవము.

6. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు—9 (షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయింపైనవి) జీతము: రూ. 325—15—475— ఇబి—20— 575. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్—ఎలెక్ట్రికల్ సివిల్ ఇంజనీరింగు— మెట్రాలజియందు డిగ్రీ., ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్సు ఉత్పత్తి మరియు తనికీయందు అనుభవము. లేక మెకానికల్/ఎలెక్ట్రికల్ / సివిల్ ఇంజనీరింగు / మెట్రాలజీలో డిప్లొమాతో తగినంత మంచి అనుభవము.

7. జూనియర్ సైంటిఫిక్ 1 గ్రేడ్ అసిస్టెంట్లు:—10. (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయింపైనవి) జీతము రు. 210—10—290—15—320—ఇ బి 15—425. వయస్సు 18—35 సం. లు. అర్హతలు మెకానికల్/సివిల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమాతో వంతెనల డిజైన్, మరియు నిర్మాణము పనులందు కొంత అనుభవము.(ప్రత్యేక యోగ్యతలగల అభ్యర్థులకు ఎక్కువవేతనముతో ప్రారంభింపబడును. ఎన్నికైన అభ్యర్థులు ఇండియాలో మరియు ఫీల్డు సర్వీసులో యెచ్చటనైన నియమింపబడుటకు అవకాశము కలదు.

I. జోధ్‌పూర్, డిఫెన్సు లేబరేటరీ :—

1. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు—6 (ఒక ఖాళీషెడ్యూల్డుకులముల అభ్యర్థికి కేటాయింపైనది) జీతము. రూ. 325—15—475— ఇబి—20— 575. వయస్సు 18—35 సం. లు. అర్హతలు. 1. ఖాళీకి ఫిజియాలజీ /బయోకెమిస్ట్రీ / సైకాలజీలో కనిసము రెండవ తరగతి ఎం. ఎస్‌సి., బి.ఎస్‌సి లో కెమిస్ట్రీగాని ఫిజిక్సుగాని ఒక సబ్జక్టుగా ఉండిన అదన పరిగణన ఆగును. 1 ఖాళీ కి: ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో ఎం. ఎస్‌సి., టెక్., లేక పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా మరియు హిస్టాలజీ మరియుఫిజియాలజీలో ఇన్‌స్ట్రుమెంటేషన్ పనులందు ప్రాక్టికల్ అనుభవము. 1 ఖాళీకి కెమిస్ట్రీలో పనినిమ రెండవతరగతి ఎం.ఎస్‌సి., సైనిథెటిక్ సబ్జక్టులో ఒక యేడది రిసర్చి అనుభవము. 1 ఖాళీకి: కనిసము రెండవ తరగతి బి.ఎస్‌సి., సైంటిఫిక్ టిబరేటరు మరియు డాకుమెంట్ల క్లాసిఫికేషన్—కేటలాగింగు నందు ముఖ్యంగా లైబ్రరీ టెక్నిషియనింగు లేక సైంటిఫిక్ అండ్ టెక్నికల్ లైబ్రరీ మేనేజిమెంటులో కొంత అనుభవము (ii) ఇంగ్లీషు గాక కనిసము మరొక విదేశీయ భాష పరిజ్ఞానము ఉండవలసినది. 1 ఖాళీకి: ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్‌లో కనిసము రెండవ తరగతి ఎం. ఎస్. సి. లేక దానికి సమానము మరియు ఒక యేడాది ఎలెక్ట్రానిక్స్ లేక పోలర్ ఎనర్జీయందు అనుభవము. 1 ఖాళీకి కనిసము ఎం. ఎస్. సి ఫిజిక్స్ రెండవ తరగతి మరియు రేడియో ఫిజిక్సు లేక ఎలెక్ట్రానిక్స్ ప్రత్యేక సబ్జక్టుగాను, లేక కెలికమ్యూనికేషన్ ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగునందు డిగ్రీ ఉంటూ, ఆపనులందు ఒకేడాదిఅనుభవము (ప్రత్యేకార్హత

2. 1వ గ్రేడ్ జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు 10 :(షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు 6, షెడ్యూల్డు తెగకు 2 ఖాళీలు కేటాయింపైనవి.) జీతం రు.210—10—290—15—320—ఇబి—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: ఫిజిక్స్ / కెమిస్ట్రీలో ఎం. ఎస్. సి. మరియు ఆర్గానిక్ లేక ఫిజికల్ కెమిస్ట్రీ ప్రత్యేకసబ్జక్టు / ఎలెక్ట్రానిక్స్ ఫిజిక్స్ లేక రేడియో ఫిజిక్స్ ప్రత్యేక సబ్జక్టుగా ఉండి ఉండవలెను. లేక రేడియో ఇంజనీరింగు/మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా మరియు గుర్తింపబడిన సంస్థలో ఇందుకు సంబంధించిన పనిలో 5 వీండ్లు అనుభవము. ఆర్గానిక్/ఫిజికల్ / కెమిస్ట్రీయందు కొంత రిసెర్చి అనుభవము ఉండదగినవి.

II. డిఫీ, పూనా, రిసర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంటు (ఇంజినీర్స్)కు

1. ఫోర్మెన్ 3. (ఒక ఖాళీ షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు కేటాయింపైనది.) జీతము రు. 450—25—575. వయసు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిగ్రీ. ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంటు అండ్ స్టోర్స్ ఉత్పత్తి మరియు తని పనులందు రెండు వీండ్ల అనుభవము.

2. అసిస్టెంటు ఫోర్మెన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు కేటాయింపైనది) జీతము రు. 370—20—450 25—500. వయస్సు: 18—25 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ, ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంటు మరియు స్టోర్స్ ఉత్పత్తి మరియు తని పనులందు కొంత అనుభవము వుండవలెను.

3. I గ్రేడ్ ఫోర్మెన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల అభ్యర్థికి కేటాయింపు) జీతము రు. 335—15—485. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగు డిగ్రీ.

4. II గ్రేడ్ ఫోర్మెన్2.(ఒకఖాళీషెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయింపైనది.) జీతము రు. 250—10—290—15—380. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమా. ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్స్ ఉత్పత్తి మరియు తనికీ ఎక్విప్‌మెంటు మరియుస్టోర్స్ ఉత్పత్తి మరియు పనులందు కనిసము 3 వీండ్ల అనుభవము.

5. I గ్రేడ్ డ్రాఫ్ట్‌మన్ 2. (ఒక ఖాళీ షెడ్యూల్డు తెగల/కులము అభ్యర్థులకు కేటాయింపైనది) జీతము రు. 335—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ. డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 3 వీండ్ల అనుభవము/మెకానికల్ / ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిప్లొమా. 5 వీండ్ల అనుభవము.

6. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు—9 (షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయింపైనవి) జీతము: రూ. 325—15—475— ఇబి—20— 575. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు. మెకానికల్—ఎలెక్ట్రికల్ సివిల్ ఇంజనీరింగు— మెట్రాలజియందు డిగ్రీ., ఇంజనీరింగు ఎక్విప్‌మెంటు మరియు స్టోర్సు ఉత్పత్తి మరియు తనికీయందు అనుభవము. లేక మెకానికల్/ఎలెక్ట్రికల్ / సివిల్ ఇంజనీరింగు / మెట్రాలజీలో డిప్లొమాతో తగినంత మంచి అనుభవము.

7. జూనియర్ సైంటిఫిక్ 1 గ్రేడ్ అసిస్టెంట్లు:—10. (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు ఖాళీలు కేటాయింపైనవి) జీతము రు. 110—4—150—ఇబి—4—170—5—180—5 200. వయస్సు: 18—25 సం. లు. అర్హతలు: మెట్రిక్ మరియు క్రోసింగులో అనుభవము. డ్రాఫ్ట్‌మన్ షిప్‌లో టేబర్ మినిస్ట్రీ (డిజిన అండ్ టి)కి అనుబంధమైన వివిధ క్రోసింగ్ సెంటర్లనుండి డ్రాఫ్ట్‌మన్ షిప్ సర్టిఫికేటు/డిప్లొమాకు ప్రాధాన్యత చూపబడును.

11. జూనియర్ సైంటిఫిక్ II గ్రేడ్ అసిస్టెంటు 1. జీతము: రు. 150—5—160—8—240—ఇబి—8—280 —10—300. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/సివిల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు మెట్రాలజీలో డిప్లొమా.

III బెంగుళూరు, ఎలెక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంటు:

1. ఫోర్మెన్ 14.(ఒక ఖాళీ షెడ్యూల్డు తెగలకు, మూడు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయింపైనవి) జీతము. రు. 450 25—575. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: టెలికం/ఎలెక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్) లేక ఎం ఇ (టెక్) లేక ఎం. టెక్ (ఎలెక్ట్ర)/ఎం. ఇ. (ఎలెక్ట్ర)లో అదే పనిలో 5 యేండ్ల అనుభవము లేక రాడార్ డెవలప్‌మెంటు/రిసర్చి పని లేక గుర్తింపబడిన సంస్థలో ఎలెక్ట్రానిక్స్ ఎక్విప్‌మెంటు/కాంపొనెంట్స్ డిజైన్ మరియు డెవలప్‌మెంటు పనులలో అనుభవము. రెండు ఖాళీలకు డాకూమెంటేషన్ పనులందు అనుభవము అదన అర్హతగా భావింపబడును. మెకానికల్ ఇంజనీరింగ్‌లో మొదటి లేక రెండవ తరగతి (గ్రాడ్యుయేటుకు లేక సైన్సు డిగ్రీ కూడా పొందియున్నవారు ప్రాధాన్యత చూపబడును.

2. అసిస్టెంటు ఫోర్మెన్ 6.(షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండుఖాళీలున్ను కేటాయింపైనది) జీతము: రు. 370—20—450—25—500. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/టెలికం/ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్)/ఇన్(స్ట్రుమెంటేషన్) లేక మొదటి తరగతి ఎం. ఎస్. సి. ఫిజిక్స్‌లో వైర్‌లెస్ ప్రత్యేక సబ్జక్టుగాను, గుర్తింపబడిన సంస్థయందు రేడియో కమ్యూనికేషన్‌లో రిసర్చి మరియు డెవలప్‌మెంటు పనులందు (ప్రాక్టికల్ అనుభవము లేక టెలికం షేప్టిప్‌మెంటు కేబిల్ జేవన్ మరియు మెజర్‌మెంటు పనులందు లేక ఎలెక్ట్రానిక్స్ పనులందు టెలిఫోన్స్, స్విచ్ బోర్డు ఆపరేటర్ ఎక్విప్‌మెంట్, కేబిల్ అండ్ టెలిగ్రాఫ్ ఎక్విప్‌మెంటునందు అనుభవము లేక మెకానికల్ ఇంజనీరింగ్ పనులందు ఎలెక్ట్రానిక్ ఎక్విప్‌మెంటు/కాంపొనెంట్స్ రూపొందించుటలో తగినంత పరిజ్ఞానము.

3.గ్రేడ్ I(డ్రాఫ్ట్‌మన్ 7. (షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండుఖాళీలున్ను కేటాయింపైనవి) జీతము: రు. 335—15—425. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్/మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌నందు డిగ్రీతో కూడా (డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 3 వీండ్ల అనుభవము. లేక మెకానికల్/ఎలెక్ట్రికల్/ఆటోమొబైల్ ఇంజనీరింగు మెకానికల్ (డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌నందు 5 యేండ్ల అనుభవము.

4. ఫోర్మెన్ 3. (షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఒక ఖాళీయు, షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండు ఖాళీలున్ను కేటాయింపైనది) జీతము: రు. 370—20—450—25—500. వయస్సు: 18—35 సం. లు. అర్హతలు: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగునందు డిగ్రీ లేక డి. ఎం. ఇ. టి. (ఎలెక్ట్రానిక్స్)/ఇన్(స్ట్రుమెంటేషన్) లేక మొదటి తరగతి ఎం. ఎస్. సి. ఫిజిక్స్‌లో వైర్‌లెస్ ప్రత్యేక సబ్జక్టుగాను, గుర్తింపబడిన సంస్థయందు రేడియో కమ్యూనికేషన్‌లో రిసర్చి మరియు డెవలప్‌మెంటు పనులందు (ప్రాక్టికల్ అనుభవము లేక టెలికం షేప్టిప్‌మెంటు కేబిల్ జేవన్ మరియు మెజర్‌మెంటు పనులందు లేక ఎలెక్ట్రానిక్స్ పనులందు టెలిఫోన్స్, స్విచ్ బోర్డు ఆపరేటర్ ఎక్విప్‌మెంట్, కేబిల్ అండ్ టెలిగ్రాఫ్ ఎక్విప్‌మెంటునందు అనుభవము లేక మెకానికల్ ఇంజనీరింగ్ పనులందు ఎలెక్ట్రానిక్ ఎక్వి

భావేతో చర్చలపై అబ్దుల్లా సంతృప్తి

కాశ్మీర్‌కు స్వయంనిర్ణయాధికారం కావలసినదేనని షేక్ ఉద్ఘాటన

వార్ధా, మే 5: కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయహక్కును అనుమతించాలన్న తనవాదాన్ని షేక్ అబ్దుల్లా యిక్కడ పునరుద్ఘాటించారు. ఈ స్వయం నిర్ణయ హక్కులకోసం తన జీవితాంతంవరకు పోరాడుతానని ఆయన నొక్కి చెప్పారు.

ఆచార్య భావేతో తను జరిపిన చర్చలపట్ల సంతృప్తి ప్రకటిస్తూ అవి ఫలప్రదమైనాయన్నారు.

సర్వోదయ నాయకుడు ఆచార్యవినోబా భావేతో చర్చలజరిపినప్పిమ్మట విలేకరులతో మాట్లాడుతూ షేక్ పై విధంగా తెలిపారు. ఈ చర్చలు మొత్తం మూడుగంటలసేపు ఉదయం రెండుగంటలు మధ్యాహ్నం ఒకగంట జరిగాయి.

కాశ్మీర్‌సమస్య పరిష్కారానికి ఆచార్యభావే ఏదైనా ఒక సూచనగాని, లేదా నిర్దిష్టమైన ప్రతిపాదనగాని చేశారా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా "ఆయన ఒక పరిష్కార మార్గాన్ని ఏదైనా సూచిస్తే సూచించి ఉండవచ్చు, లేకపోతేలేకపోవచ్చు. అయినా నేనా విషయం మీరు చెప్పబోవటంలేదు" అని షేక్ జవాబిచ్చారు. అది ఆయన జీవిత లక్ష్యం. ఆయన యీ విషయాలన్నిటికీ 'అతీతుల' అన్నారు.

అయితే పాకిస్తాన్‌కు, భారత్‌కు కాశ్మీరీలకు ముప్పుకలిగించకుండా మైత్రి వాతావరణంలో కాశ్మీర్ సమస్యనుపరిష్కరించటానికి తన వ్యక్తిగత ప్రతిపాదనలు ఏమిటో స్పష్టంగా చెప్పటానికి ఆయన నిరాకరించారు. తాను చేసే ప్రతిపాదన చేస్తే తనను అపార్థంచేసుకుంటారనే ఉద్దేశ్యంతో ఏ ప్రతిపాదనను చేయ లేదన్నారు. భారతప్రభుత్వము, ప్రధానమంత్రి; యితరుల మంచితనమిష్టపడితేనుకొని, దీనిని పరిష్కరించాలని షేక్ అబ్దుల్లా సూచించారు.

కాశ్మీర్‌పై తీసుకునే ఏ పరిష్కార మార్గమైనప్పటికీ భారత లౌకికవిధానాన్ని బలహీనపరచేదిగా ఉండరాదని, పాకిస్తాన్, కాశ్మీరీల కోర్కెలమేగూడా సంతృప్తిపరచేదిగా ఉండాలని షేక్ అన్నారు.

భారత పాకిస్తాన్‌లు ఎడముఖం పెడముఖంగా ఉన్నంతవరకు కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఉండవన్నారు. భారత పాకిస్తాన్లమధ్య సయోధ్యకోసం తాను కృషి చేస్తున్నానంటూ 'చౌరీ' (కాశ్మీర్) అనేపదానికి ప్రజలు అంతఃప్రముఖ్యం యివ్వరాదనీ, ఖురుగుపొరుగులమధ్య శాంతిసద్భావాల స్థాపనకు పనిచేయాలని షేక్‌అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీర్‌సమస్య విషయంలో ప్రస్తుతవైఖరినే అంటిపెట్టుకొని ఉండేవక్షంలో, అది చాలా చిక్కులకు దారితీయనున్నని ఆయన చెప్పారు.

మతకల్లోలాలు భారత లౌకికవాదానికి దెబ్బ

భారత, పాకిస్తాన్‌లలో మతకల్లోలాల పరిణామాలను గురించి షేక్ చాలాసేపు ముచ్చటించారు. ఈ అల్లర్లు భారత ప్రతిపత్తికి వధశమైన లౌకికవాదంపిద దెబ్బ కొడుతున్నాయి. పాకిస్తాన్‌లో ఏమిజరిగినా నేను లెక్కచేయను. మతకల్లోలాలన్నది ఒక అంటువ్యాధి లాంటిది. అది భారతదేశంలో కొద్దిప్రదేశాల్లోమాత్రమే తటస్థించవచ్చు. అయితే అది అంతటిలో విరిచిపోవు. ఇతర ప్రాంతాలకుగూడా వ్యాపించవచ్చు. కాబట్టి మనము ఆ పురుగును సమూలంగా పెకలించి వేయవలసి ఉంటుంది.

అభ్యున్నతి సాధించాలంటే యిరుగు పొరుగు దేశాలతో శాంతి, స్థిరత, సంపూర్ణ సామరస్యభావము ఎంతో అవసరము. పొరుగు దేశాలవారు దారి ప్రముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. చేసుకోకపోవచ్చు. కొంతమంది యిరుగు పొరుగులు భయంతోనే తాము అల్పులమనే భావంతోను ఉండవచ్చు. సంగతి అర్థం కావాలంటే వారికి కొంతకాలం పట్టవచ్చు. అని షేక్ అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు భారతదేశం కృషి చేసింది. కశ్మీరులో మతకలహాలు అణచటానికిగూడా చర్యలు తీసుకున్నదని షేక్ అబ్దుల్లా చెప్పారు. కాని ఫలితం మాత్రం శూన్యమన్నారు. యీదనా విధానాన్ని కొనసాగిస్తూనే ఉండాలంటూ, యీ పని చేయనివక్షంలో అభివృద్ధి నిరోధకశక్తులు పెచ్చుపెరుగుతాయని అన్నారు. అంతమాత్రం చేత పాకిస్తాన్ ప్రతిపత్తిని నేను సమర్థించలేపటంలేదు. ఇంకో విభజన జరిగినా యీ సమస్య పరిష్కారంకావటం పట్టిది. పైగా యింకా ఎక్కువ చిక్కులను కొని తెచ్చుకోవటమే అవుతుంది. అని ఒక విలేఖరి ప్రశ్నకు షేక్ సమాధానం చెప్పారు

కొత్తగాలి వొరనీయండి. ఎవరి దేశభక్తిని ఎవరు శంకించలేదో అలాంటి పెద్ద మనుష్యుల సలహా తీసుకోండి. వీరిని మనము గౌరవించాలి. వారు తగాదా మన అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉంది అన్నారు.

వీరు సంకల్పించిన పాకిస్తాన్ పర్యటన వల్ల ఉపకారం కలుగుతుందని ఆశిస్తున్నారా? అని ఒకరు ప్రశ్నించగా చెప్పలేనన్న షేక్ తీరిచారు. ఇరుదేశాలు ఒకచోట చేరుమని అడిగేముందు మన మనస్సులను సిద్ధంగా ఉంచుకోవటం అవసరం అన్నారు.

కాశ్మీర్ సమస్య అవరిష్కృతంగానిలిచిఉండటానికి ఎంగ్లో అమెరికన్‌వర్గం కారణమని భావిస్తున్నారా? అని అడుగగా అమెరికన్లలో గాని, రష్యన్‌లలోగాని అందరూ చెడ్డవారు కాదనీ మన ఆవసరంలో అమెరికన్లుగూడా సహాయంచేసి ఉన్నారనీ, తటస్థ విధానమన్నదానికి, మనము యితర దేశాలను విమర్శించాలనటం అర్థంకాదనీ ఆయన చెప్పారు.

రాజాజీతో గోష్ఠి: రాజకీయసలహాకు కాదు

రాజకీయ సలహాకోసం శ్రీ రాజగోపాలాచారిని చూడటానికి మదరాసు పోవటం లేదనీ ఆయనను చూడటం తనకు ధర్మంకాబట్టి పోతున్నానని షేక్ తెలిపారు.

ప్రార్థన సమావేశానికి హాజరు

తరువాత, షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్ బేగ్‌తో కలిసి, ఆచార్య వినోబాభావే ప్రార్థన సమావేశానికి హాజరైనారు. షేక్ అబ్దుల్లాతో తాను జరిపిన చర్చలను గురించి ఆచార్యభావే యీ సమావేశంలో ప్రస్తావించారుగాని వివరాలు చెప్పటానికి నిరాకరించారు.

నెహ్రూ ఆరోగ్యంపట్ల ఆచార్య వినోబా శ్రద్ధ

అబ్దుల్లాద్వారా సందేశం

వార్ధా, మే 4: ప్రధానమంత్రిని ఎక్కువగా విశ్రాంతి తీసుకోవలసిందని, ప్రస్తుతపు కాకలకు దూరంగా వుండవలసిందని కోరుతూ ఆచార్య వినోబాభావే, శ్రీ అబ్దుల్లాద్వారా ప్రధానమంత్రికి ఒక సందేశం ఇచ్చారు.

తన తరఫున ఆయన్ను ఈ విధంగా ప్రార్థించవలసిందని ఆచార్యభావే, శ్రీ అబ్దుల్లాను కోరారు.

ఆచార్య భావేతో మంతనాలు ముగిసిన అనంతరం శ్రీ అబ్దుల్లా ఆయన్ను, ప్రధానమంత్రికి సందేశం ఏమన్నా ఇస్తారా! అని అడిగారు.

షేక్ అబ్దుల్లా: వినోబాజీ! నెహ్రూకు ఏమన్నా సందేశం ఇస్తారా?.

వినోబా: మన మంతనాలలో నేను ఇక్కడ ఏమి చెప్పానో అంతా నెహ్రూకు చెప్పండి. ఆయన్ను విశ్రాంతి తీసుకోమన్నానని, ప్రస్తుతపు కాకలకు దూరంగా వుండమన్నానని చెప్పు.

భారత్‌లో పూర్తిగా కాశ్మీర్ విలీనం

జమ్ము, మే 4: నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో కాశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా విలీనం చెయ్యవలసిందని కోరుతూ, తీర్మానించబడింది. శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, రాజగోపాలాచారి, మసానీలు కాశ్మీర్‌ను గూర్చి చేస్తున్న ప్రసంగాలు ఖండించింది.

ఈ సభలో ఈ తీర్మానాన్ని రాష్ట్రీయ జన సంఘం కార్యదర్శి షేక్‌అబ్దుల్ రహ్మాన్ ప్రతిపాదించారు. శ్రీ బాల్‌రాజ్ మధోక్ బలపరిచారు.

షేక్‌అబ్దుల్లా పాకిస్తాన్ యాత్రకు అనుమతించరాదని, అట్లా కాదని ఆయన పట్టుపట్టే పక్షంలో, ఆయన ఎల్లకాలం ఆ పాకిస్తాన్‌లోనే వుండిపోవాలని శ్రీ మదోక్ తమ ప్రసంగంలో విశదంచేశారు.

షేక్ అబ్దుల్లా ఇటీవల ఢిల్లీలో దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ నందాను దర్శించినప్పటి చిత్రం.

సమైక్యతా సాధనకు సంస్కృతి వినియోగం

పత్రికాప్రతినిధుల గోష్ఠిలో మద్రాస్ గవర్నరు ప్రకటన

మద్రాసు, మే 5: "మద్రాసు గవర్నరుగా నియమించబడినందున సంస్కృతి ద్వారా భావనైక్యతకు కృషి చేసే అవకాశము లభించింది. ఒకే సంస్కృతికిచెంది మద్రాస్, మైసూరులమధ్య ఈ సమైక్యతా సాధన అసాధ్యమేమీ కాదు. సంస్కృతిద్వారా సమైక్యతా సాధనకృషిని వెంటనే ఇతర ప్రాంతాలకుకూడా విస్తరింపజేయాలి" అని నిన్న సాయంత్రము రాజభవన్‌లో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మద్రాస్ గవర్నరు మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ చెప్పారు.

తమ హయాంలో మైసూరు, మద్రాస్‌ల మధ్య తేలకుండా ఉన్న సమస్యలన్నీ పరిష్కారమ: కాగలవని ఆశిస్తున్నామని గవర్నరు అన్నారు.

గవర్నరు ఇంకా ఇలా చెప్పారు: "మద్రాసుకు రావడము చాలా సంతోషముగా ఉంది. మద్రాస్ నాకు కొత్తది కాదు. యాత్రల కోసము కావేరీ డెల్టాలో తప్ప మిగిలిన ప్రాంతమునంతా చూచాను. తమిళనాడుకు మైసూరుకు సన్నిహిత సంబంధము ఉంది. మద్రాస్ నుండి అనేకమంది పరిపాలనా దక్షులు వచ్చి మైసూరుకు ఎంతో సహాయం చేశారు.

'తరచు మైసూర్ వెళ్లవలసి ఉంటుంది. సాంప్రదాయమును అనుసరించి కొన్ని ఉత్సవాలను మైసూర్‌లోనే జరుపవలసి ఉంది. దసరా ఉత్సవాలనే గాక గణేష్ చతుర్థి, శివరాత్రి ఉత్సవాలను "మైసూర్ రాజవంశ పెద్దగానే నే నిర్వహించవలసి ఉంది. అయితే ప్రస్తుతానికి విదేశాలకు వెళ్ల ఆలోచన లేదు."

తమిళ సంస్కృతిలో మిమ్ములను ఆకర్షించిన అంశ మేమిటని అడుగగా శైవ సిద్ధాంతము: ఆళ్వారుల భక్తి ప్రబోధ రచనలని శ్రీ జయచామరాజ వడియార్ చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానముగా మైసూరులో దసరా ఉత్సవాలు యథావిధిగా జరుగగలవని అన్నారు. తమ ఇలవేలుపు చాముండీశ్వరి ఆజ్ఞానుసారము అని మైసూరులోనే కొనసాగుతూనే ఉండాలని మహారాజా తెలియజేశారు.

తనకు తమిళము రాదని, కొంచెముగా అర్థము చేసుకోగలనని అదీ వేగముగా మాట్లాడితే కష్టమనీ గవర్నరు చెప్పారు.

అల్పాహార విందు

మద్రాస్, మే 5: గవర్నరు, మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ నిన్న సాయంత్రము: రాజభవన్ ఆవరణలో అల్పాహార విందు చేశారు. సభాపతి, పరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు, కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్, శ్రీ సి. రాజగోపాలాచారి,, పుదుచ్చేరి రివిన్యూమంత్రి శ్రీ గురుస్వామి పి., అల్కాట్ నవాబ్, డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్, డా. సి. పి. రామస్వామి అయ్యర్, హైకోర్టు న్యాయమూర్తులు, పత్రికా సంపాదకులు అధికార ప్రముఖులు విందుకు వచ్చారు.,

రాష్ట్రప్రజలకు మద్రాస్ గవర్నరు సందేశం

మద్రాస్, మే 4: మద్రాస్ గవర్నరుగా పదవీ స్వీకారము సందర్భమున రాష్ట్ర ప్రజలకు ఒక సందేశము ఇస్తూ మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ ఇలా చెప్పారు.

"గవర్నరుగా పదవిని స్వీకరించు సందర్భమున రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి శుభాకాంక్షలను అందజేస్తున్నాను. మీరు యిచ్చిన ఆదర పూర్వకమైన స్వాగతమునకు కృతజ్ఞత తెలుపుతున్నాను. నాకు పూర్వము మా పినతండ్రిగారు నేను ఈ మహానగరమునకు వచ్చినప్పుడు లభించిన స్వాగత సత్కారాలు గుర్తుకు వస్తున్నాయి.

మైసూర్‌లో నాకు గత 24 సంవత్సరాలలో వివిధ రంగాలలో మద్రాస్, మైసూర్ రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలు వృద్ధి అవుతూ వచ్చాయి. అది దినదినాభివృద్ధి అయి: భారతజాతి సైభవమునకు ప్రబల సౌభాగ్యమునకు దారితీయగలదని ఆశిస్తున్నాను.

మద్రాసు రాష్ట్రములో అనేకమంది ప్రఖ్యాత పురుషులు గవర్నరుగా ఉన్నారు. ఉద్యోగధర్మ నిర్వహణలో నాకు వారు ఆదర్శముగా ఉండగలరు. శ్రీ భక్తవత్సలం లాంటి పరిపాలనాదక్షుల సేవ లభించడము కూడా ఈ రాష్ట్రమునకు అదృష్టమని చెప్పవచ్చును.

మద్రాసు రాష్ట్రమునకు, రాష్ట్ర ప్రజలకు సేవచేసే భాగ్యము లభించడము అదృష్టముగా భావిస్తున్నాను. సర్వ జన శ్రేయస్సు కోసము ధర్మానుసారము అంతా కలసి పనిచేద్దాము. జీవిత పరమార్థము ధర్మములోనే ఉంది.

"ధర్మమువల్ల సంపద ఉత్పన్నమవుతుంది ధర్మమువల్లనే సుఖము ఏర్పడుతుంది. సర్వస్వము: ధర్మములోనే ఉంది" అని రామాయణము చెబుతోంది.

"ధర్మాదర్థః ప్రభవతి
ధర్మా ప్రభవతే సుఖం
ధర్మే నభవతే సర్వం
ధర్మ తత్త్వ మిదం జగత్."

బెంగాల్ శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

కలకత్తా, మే 4: పశ్చిమబెంగాల్ శాసన సభకు మార్దా నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కనుల్‌కృష్ణరాయ్ 13000 వోట్ల మెజారిటీతో ఎన్నికయినారు.

ఆఫ్రికాలో స్థిరపడిన భారతీయుల సమస్య

ఉద్రేకంతోగాక జాగ్రత్తగా వ్యవహరిస్తే పరిష్కారం సాధ్యం; దినేష్‌సింగ్

న్యూఢిల్లీ, మే 4: ఆఫ్రికాలోని కొత్త స్వతంత్ర రాజ్యాలలోఉంటూ భారత పౌరసత్వం పుచ్చుకున్నవారికి, ఆదేశాలనుండి తిరిగి భారత్ రావాలనుకుంటున్న భారతీయులకు ప్రభుత్వం సాయపడలేకపోతున్నదనటం నిజంకాదని తెల్పుతూ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో సభ్యుల ఆరోపణలను ఖండించారు.

శ్రీ హరీష్ చంద్రమాథుర్ (కాం) లేవదీసిన 60వ నిషిషాల చర్చకు సమాధానమిస్తూ ఆయన ఆఫ్రికన్ రాజ్యాలలోఉన్న భారతీయులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారని, ఉద్రేకపూరితంగా కాకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తే వారి సమస్యలను పరిష్కరించవచ్చునని తెల్పారు.

శ్రీ మాథుర్ ప్రభృతులు ప్రభుత్వం ఆఫ్రికన్ రాజ్యాలలో స్థిరపడిన భారతీయుల విషయంలో సరిగా వ్యవహరించలేక పోతున్నదని విమర్శించారు. తిరిగి స్వదేశం రాగోరుతున్న భారతీయులకు ప్రభుత్వం పాయం చేయాలని, అక్కడ భారతీయుల పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రభుత్వం దౌత్య ప్రతినిధుల స్థాయిలో చర్చలు తీసుకోవాలనికూడా వారు కోరారు.

భారత పౌరసత్వం పుచ్చుకున్నవారికి ఆదేశాలలో భద్రతఉండేట్లు చేయటానికి ప్రభుత్వం సర్వప్రయత్నాలు చేస్తున్నదని, భారత్ రాగోరుతున్నవారికి పాయపడుతున్నదని శ్రీ సింగ్ తెల్పారు.

పౌరసత్వం విషయంలో ఒక నిర్ణయానికి రాలేక తటపటాయిస్తున్న వారి విషయానికి ప్రస్తావిస్తూ ఆయన చివరికివారు ఆదేశాల్లో స్థిరపడి పోవటానికి మనస్సును దిటవుచేసుకోవాలని ప్రధానియిచ్చిన సలహాను పునరుద్ఘాటించారు.

వారు భారత పౌరసత్వాన్ని స్వీకరించగోరితే ఆ విధంగా చేయవచ్చునని, అక్కడే ఉండాలనుకునేవారు మనస్సును గట్టి పరచుకొని భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కోవాలని అయన తెల్పారు. భారత్ తనకు అన్నిహక్కులను అందచేయాలని వారు కోరితే వారు ఎన్నటికీ అక్కడ స్థిరపడలేరు. అక్కడి ప్రజల విశ్వాసాన్ని మారగొనలేరు. అని ఆయన తెల్పారు.

ఏ దేశంలో ఉన్నా భారతీయుల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వంయొక్క బాధ్యత అని శ్రీ డి. సి. శర్మ మాట్లాడగా ఈవిధంగా మాట్లాడటం చిక్కులను తెచ్చిపెడుతుందని శ్రీ దినేష్ సింగ్ అన్నారు. విభిన్న ఆఫ్రికన్ రాజ్యాల పౌరసత్వాన్ని స్వీకరించినవారు ఆదేశ పౌరులుగా ప్రవర్తించాలని ఆయన తెల్పారు.

భారత్‌కు రాదలచినవారికి ప్రభుత్వం రవాణా, తదితర సౌకర్యాలను కల్గించిందని, తూర్పు ఆఫ్రికానుండి నెలకు మూడు నౌకా సర్వీసులు నడుపబడుతున్నాయని ఆయన తెల్పారు. మరోనౌకను నడపటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వీరికి ప్రత్యేక సౌకర్యాలను కల్గించవలసిందిగా ఆర్థిక మంత్రిత్వశాఖ కన్‌వీనర్స్ శాఖవారికి ఆదేశాలు నివ్వలేదని, వీరు తమస్థోపాటు డబ్బు స్వంతమనుషులు మోటారు కార్లు, మోటారు సైకిళ్ళు, పారిశ్రామిక పరికరాలు మున్నగు వస్తువులను తెచ్చుకోవచ్చునని శ్రీ సింగ్ తెల్పారు.

రాష్ట్రప్రభుత్వాలు కూడా వారికి పరిశ్రమలు తదితర రంగాలలో పునరావాసం కల్గించటానికి వివిధ సౌకర్యాలను అందజేయగల్గుతున్నాయని ఆయన చెప్పారు.

విత్తులు ఏరే 'విద్యుత్ నేత్రాలు'

లండన్, మే 4: మే 18వ తేదీన మాస్కోలో ప్రారంభమయ్యే వ్యవసాయిక ప్రదర్శనలో మంచి గింజలనుండి చెడ్డగింజలను చకచకా ఏరిపారవేసే యంత్ర మొకటి ప్రదర్శింపబడుతుంది.

ఈ యంత్రం నిపుణులు, వితరదర్శకుల 35 మంది స్త్రీలు చేయగలవని చేయటానికి ఉద్దేశింపబడింది. ఇందులో నాలుగు ఎలక్ట్రానిక్ 'నేత్రాలు' ఉన్నాయి. ఈ యంత్రం సెకండుకు 600 గింజల చొప్పున చెడ్డగింజలను ఏరివేయగలదు.

దీని పేరు 'సార్టెక్స్'. బ్రిటిష్ గింజల కంపెనీల సంస్థ ఒకటి దీనిని మాస్కోకు తీసుకుని వెళ్ళన్నది. దీనితోపాటు ఆధునిక యంత్రపరికరాలు, కొత్తరకం విత్తనాలనుకూడా తీసుకుని వెళ్ళన్నారు.

(నా ఫెన్)

జూన్‌లో రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, మే 4: మే 27 నుంచి జూన్ 5 దాకా లోక్‌సభ సమావేశము జూన్ 1 నుంచి 5 దాకా రాజ్యసభ సమావేశము జరగ గలవని తెలియ వస్తున్నది.

తృతీయ ప్రణాళికలో విదేశీ సహాయం

ఫిబ్రవరి నాటికి రు 2055 కోట్లు

న్యూఢిల్లీ, మే 4: ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీ వరకూ తృతీయప్రణాళిక కోసం విదేశాలనుంచి తెప్పించుకొన్న సహాయం రు 2055.55 కోట్లు ఈ సంగతి తెలుపుతూ ఇవాళ లోక్‌సభకు ప్రభుత్వం ఒక్కవచనము అందజేసింది.

ఈ మొత్తంలో ఇంతవరకు 896.58 కోట్లు ఖర్చు అయిందనీ ఖర్చు కావలసిన మొత్తం ఫిబ్రవరి 1 తేదీ నాటికి 1158.97 కోట్లు అని ఈ వచనములో పేర్కొనబడింది.

బుణాలు గ్రాంట్లు రూపంలో సహాయం 19 దేశాలనుంచి, ప్రపంచ బ్యాంకు దాని ఆధీన సంస్థయైన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుంచి అందింది.

ఎక్కువ మొత్తం—724.62 కోట్లు ఇచ్చింది అమెరికా ఆ తరువాత స్థానం రష్యాది రష్యా 308.92 కోట్లు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు 289 కోట్లు జర్మనీ 236 కోట్లు బ్రిటన్ 151.24 కోట్లు జపాన్ 97.54 కోట్లు ఇచ్చాయి.

అస్సాం కొండ ప్రాంతాల సమస్య

ప్రధానమంత్రి హామీపై లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మే 4: అస్సాం కొండ ప్రాంతాలకు అధికమైన పరిపాలనాధికారాలు ఇస్తామన్న ప్రధానమంత్రి హామీని ఆ ప్రాంతాల నాయకులు అంగీకరించారని పార్టు పోలియోలేని మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో ధృవపరిచారు.

ఆ హామీ వివరాలను గూర్చి పొందించేందుకు ఒక సంఘాన్ని నియమించేంగతి ఇప్పుడు ఆలోచనలో వున్నదన్నారు.

పటుపురుగేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా శ్రీ లాల్‌బహదూర్ ప్రధాని నెహ్రూ నిర్దిష్టంగా ఏమి హామీ ఇవ్వలేదనీ, స్కాట్లాండ్ పద్ధతి పరిపాలన వ్యవస్థను ఉపయోగించారనీ ఎటువంటి అధికారాలు, ఎంతవరకూ ఇవ్వబడేది నియమింపబడేసంఘం నిర్ధారణ చేస్తుందనీ, ఏదైనా రాజ్యాంగ సంబంధమైనదానికి విరుద్ధంగా జరగదనీ అన్నారు.

టిబెట్‌లో కమ్యూన్‌లు

షిల్లాంగ్, మే 4: టిబెట్టునుంచి తిరిగి తండోప తండాలుగా నీఫికు పారిపోయి వస్తున్నారుజనం. టిబెట్టులో చైనావారు కమ్యూన్‌లు చేపట్టాలన్నారని అందువల్ల తాము ఇళ్లువిడిచి ఇట్లా రావలసి వచ్చిందని ఈ శరణార్థులు చెబుతున్నారు.

గండక్ ప్రాజెక్టుకు మహేంద్రచే శంకుస్థాపన

ఉభయదేశాలలో నవశకానికి దారితీయగలదని నెహ్రూ వివరణ

ఖైసలోటన్, మే 4: గండక్‌బరాజ్ నిర్మాణం పూర్తి కాగానే అది భారత్-నేపాల్‌ల స్నేహవృద్ధికి చిహ్నంగా నిలవగలదని నేపాల్‌రాజు మహేంద్ర నేడు ప్రకటించారు. బరాజ్‌కు ఆయనే నేడు శంకుస్థాపనచేశారు.

ఉభయదేశాల మేలుకు భారత్ నిర్మిస్తున్న విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ప్రాజెక్టులోఈబరాజ్ ఒకభాగం.

ఖైసలోటన్ పేరును ఇప్పుడు వాల్మీకి నగర్‌గా మార్చారు.

శ్రీ నెహ్రూ, మహేంద్రను శంకుస్థాపన చెయ్యవలసిందిగా కోరుతూ; భారత్ నేపాలీ సహకారానికి చిహ్నాలైన కోసీ, గండక్ ప్రాజెక్టులు నేపాల్, భారత్‌లలో సమృద్ధికి, అభ్యుదయానికి నవశకం ప్రారంభించ గలవన్నారు.

లక్షమందికిపైగా భారతీయులు, నేపాలీలు శంకుస్థాపనోత్సవాన్ని తిలకించారు.

పునాది వేదికపైన కల ఒక చిత్రపటంలో భారత్ నేపాల్‌లు కరచాలనం చేసుకొంటున్నట్లు వున్నది. "జై భారత్—జై నేపాల్" అనే పదాలుకూడా కలవు.

నేపాల్‌లోని హిమాలయప్రాంతం పవిత్రతలంతో ఏర్పడిన గండక్ భారత్‌కు, నేపాల్‌కు చాలామేలు చెయ్యగలదని మహేంద్ర మహీపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

రెండుదేశాలమధ్య సంబంధాలు ఉభయులు క్షేమం కాంక్షించడమే కాక గౌరవాభిమానాలు సమ్మిళితం, (సేమాదుబుకూడా పెంపొందించే) వుండాలని చెప్పారు.

అనంతశయనంఅయ్యంగార్ బహుమతి

బీహార్ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ మహేంద్రకు వెండిరథంబొమ్మను బహూకరించారు. శ్రీ అయ్యంగార్ గండక్ కంట్రోలుబోర్డు చైర్మన్ కూడా. గండక్ ప్రాజెక్టుకృష్ణభగవానుని రథంహోలె చదరా సాగిపోవాలనే ఆదేశాభావాన్ని శ్రీ అయ్యంగార్ వ్యక్తపరిచారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాలే మాట్లాడుతూ కోసీ, గండక్ ప్రాజెక్టుల అమలులో సహకరిస్తున్నందుకు నేపాల్ మహారాజుకు ధన్యవాదాలు అందజేశారు:

రోడ్ల నిర్మాణం: నెహ్రూ వెల్లడి

శ్రీ నెహ్రూ తన ప్రసంగ క్రమంలో హనుమాన్‌నగర్‌నుంచి రక్సౌల్‌కు, ఫతేపూర్ నుంచి కనూలి బజార్‌వరకు రోడ్లను భారత ప్రభుత్వం తన ఖర్చుపై నిర్మించగలదని అన్నారు. కోసీ వర్క్‌హాలాప్ నుంచి నేపాల్‌లోని విరాటనగర్; రక్సౌల్‌కు నిద్యుచ్ఛక్తి ప్రసారపు తీగెలను నేపాల్ ప్రభుత్వ సహకారంపై వెయ్యగలదని వెల్లడించారు.

కోసీ గండక్ నదులను విద్యుచ్ఛక్తికి, వ్యవసాయానికేకాక ఇతర రంగాల అభివృద్ధికి కూడా వినియోగించడం అవసరమన్నారు. నదులను అదుపులో వుంచడంవల్ల బీహార్, ఉత్తరప్రదేశ్, నేపాల్‌కు మిక్కిలి లాభించగలదని ముఖ్యంగా వ్యవసాయరంగంలో విశేష ప్రయోజనం వుండగలదని చెప్పారు.

శ్రీ నెహ్రూ తొమ్మిది నిమిషాలసేపు మాత్రమే ప్రసంగించారు.

నెహ్రూ-మహేంద్ర మంతనాలు

ఖైసలోటన్, మే 5:— భారత ప్రధాని శ్రీ నెహ్రూ, నేపాల్‌రాజు మహేంద్ర నిన్నటిక్కడ అరగంటసేపు అంతర్జాతీయ పరిస్థితిపై సంభాషించారు. రెండవ ఆసియా ఆఫ్రికా సమావేశకు సోవియెట్ రష్యాను ఆహ్వానించడంపై జకార్తా ప్రతిపాదిక సమావేశంలో భారత్‌చేసిన వాదం గురించి వివరించారు. ఆ సమావేశంలో నేపాల్ ఈ సమస్యపై తటస్థంగా వున్నది.

నేపాల్ పారిశ్రామికాభ్యుదయానికి భారత్ సహాయపడదలచిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు. నేపాల్‌లో ఎనిమిది మైళ్ళపొడవు రోడ్డు ఒకటి దాదాపు 16 మైళ్ళపొడవు రోడ్డు ఒకటి నిర్మించడానికి భారత్ సంసిద్ధతను కూడా తెలియజేశారు. రెండవరోడ్డు ప్రాక్సీమను రహదారికి ఉపమార్గంగా పనికి వస్తుంది.

కాశ్మీరు సమస్య

ఇంతకుముందు నేపాల్ విలేఖరులతో శ్రీ నెహ్రూ ముచ్చటిస్తూ కాశ్మీర్ మతాతీత స్వరూపం చెడగొట్టవని ఏ పరిష్కార మార్గమైనా కనుగొనవలసిన భారత్ కాంక్షిస్తున్నదన్నారు. తనతో షేక్‌అబ్దుల్లా జరిపిన సంభాషణలను గురించి ప్రస్తావించిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

మద్రాసు వార్తాలనుంచి (షేక్‌అబ్దుల్లా) తిరిగి వచ్చినమీదట తిరిగి తనతో అబ్దుల్లా చర్చలు కొనసాగించ నున్నారు.

కావలెను

సుబళ్ళేలలో రచియబడిన పనులకాంతి పనికాన్యాన్ని ప్రతి గ్రామములోను ఇంటింటా తిరిగి ప్రచారముచేయుటకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలనుండి యువతీయువకులు కావలెను. వయోపరిమితి లేదు. జీతముపై గాని, కమీషనుపైగాని పనిచేయవచ్చును.

వివరములకు: కే. కే. ఆర్. పబ్లికేషన్స్, మైలాపూరు, మద్రాసు-4.

కావలెను

పి. బి. యం. హైస్కూలులో పనిచేయుటకు సబ్బరు 2 గ్రేడు తెలుగుపండితులు కావలెను పోస్టులు పెర్మనెంటు, గవర్నమెంటు రేట్లు ప్రకారము జీతము ఎలవెన్సులు యివ్వబడును. పనియువారు వెంటనే యీ క్రింది చిరునామాకు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తు కాపీలు స్థానిక డి.ఇ.ఒ గార్కి పంపవలెను

మానేజరు అండ్ కరస్పాండెంటు,
పి.బి.యం హైస్కూలు, విశాఖపట్నం.

సవరణ నోటీసు

తేదీ 1వ తేదీ ఆంధ్రపత్రిక 2వ పేజీ, 2వ కాలంలో తి గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి వారి స్థానంలో వాన్‌గార్డు మోటారుకారు అమ్మకం 10-5-64 ఆదివారం గాక 17-5-64 ఆదివారం వేంలో అమ్మడం అని గమనించగోరడమైనది. శ్రీకార్యదర్శి.

కావలెను

P. U. C., S.S.L.C., H. S. C. S.S.C. లో పాసు లేక ఫెయిల్ లేక పరీక్షకు వెళ్లిన విద్యార్థులు రూ 160 నుండి 230 వరకు గల జీతముపై పీడబ్ల్యుడి., మునిసిపాలిటీలు, ప్రైవేట్లలో పనిచేయుటకై పి.వర్కర్, డ్రాయ్యింగ్‌లుగా శిక్షణ పొందుటకు కావలెను. దరఖాస్తు పారమువకు, ప్రాస్పెక్టస్‌కు రు1/-మనిఆర్డరుచేయండి. పారములు ఇంటికే గలవారు మే మొదటివారంల

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ నిజవైశాఖ బ॥ నవమి
1964 సం॥ మే 6 బుధవారం
బు॥ నవమి ప॥ 4 29; ధనిష్ఠ ప॥ 9 15; వర్జ్యం సా॥ 4-32 ల 6-9 తు॥
బ॥ దశమి మే 7 గురువారం
గు॥ దశమి ప॥ 3-51; శతభిషం ప॥ 9-34; వర్జ్యం ప॥ 3-50 ల 5-24 తు॥

ఆంధ్రపత్రిక

ఒరులేయ: యొనరించిన
సరవర యుపకారమును తన మనంబునకుగడు దా
నొరులకు నా చేయుటనిరి
పరయణము పరమధర్మపథముల కెల్లన్.
(సువాభాషితము)

శ్రీ క్రోధి సం॥ నిజవైశాఖ బ॥ నవమి
బుధవారం

కొత్త గవర్నర్లు

నాలుగు రాష్ట్రాలలో కొత్త గవర్నర్లు ప్రమాణస్వీకారం చేశారు. అయితే, వీరిలో ముగ్గురు పాతవారు; అంటే పూర్వం ఇతర రాష్ట్రాలలో గవర్నర్లు పదవులను నిర్వహిస్తూ బదిలీఅయి వచ్చినవారు. ఒకరు మాత్రం-హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం - కొత్తవారు. వీరు మొదట యు. పి. లోను, తర్వాత కేంద్రంలోను మంత్రి పదవులు నిర్వహించిన ప్రసిద్ధులు.

పోతే, తక్కిన ముగ్గురు గవర్నర్లను గురించి ఆశ్చర్యపడ్డవలసిన పనిలేదు. మైసూరు గవర్నరుగా నియమితులైన జనరల్ శ్రీ నగేష్, ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా వచ్చిన శ్రీ పట్టం తానుపిళ్లై, మద్రాస్ గవర్నరు శ్రీ జయచామరాజ్ అందరూ ఎరిగిన ప్రముఖులు; ప్రధానంగా దాక్షిణాత్యులు దక్షిణాదిరాష్ట్రాలకు దాక్షిణాత్యులే గవర్నర్లుగా వుండడం ఇప్పుడు పూర్తిగా కుదిరి వచ్చింది. పైగా ఈ ముగ్గురు మూడు తరహాలవారు; మూడు రకాల అనుభవం కలవారు. జనరల్ శ్రీ నగేశ్ సైనికుడు; వడయార్ మహారాజు; ప్రసిద్ధ సాంస్కృతికి వేత్త. ఇక తానుపిళ్లై. రాజకీయాలలో రాజకీయ యోధుడు. కట్లా త్రివిధ అనుభవాలు పుంజీభావం పొందిన వారు దక్షిణాదిన మూడురాష్ట్రాలకు గవర్నర్లు అయినారు; ఇది ఎంతైనా సంతోషించవలసిన విషయం. ఎందుచేతనంటే, దేశంలో దక్షిణ ప్రాంత రాష్ట్రాల సమస్యలకు, ఉత్తర ప్రాంతాల రాష్ట్రాల సమస్యలకు తేడాలు వున్నాయి. దక్షిణ ప్రాంత రాష్ట్రాల సమస్యలను ప్రత్యేకరాష్ట్రాలు అంతా విశేషంగా అర్థంచేసుకొని వ్యవహరించలేరు. ఒకవిధంగా దక్షిణాదిని వున్న అన్ని రాష్ట్రాల సమస్యలు ఒకే విధమైనవి కావడంవల్ల వాటిని క్షుణ్ణంగా అర్థంచేసుకోవడం ముందు ముందు ఇంకా విశేషంగా జరుగుతుంది. వీరిని గవర్నర్లుగా నియమించడంలో వున్న ప్రధానమైన సౌలభ్యం ఇది.

ఈ సందర్భంలో గవర్నర్ పదవి ప్రాధాన్యాన్ని గ్రహించడం కూడా అవసరం. దేశంలో రాజ్యాంగ ధర్మం నిలకోవుండ, అది ఏ రాష్ట్రంలోను భగ్నం కాకుండా చూడవలసిందంతకు గవర్నర్లు వున్నారు. అంతేగాక గవర్నర్లు కేంద్రంలో రాష్ట్రపతి ఏమిటో రాష్ట్రాలలో అటువంటి స్థానం వహిస్తున్నారు. రాష్ట్రాల వ్యవహారాలను ఆకళింపు చేసుకొనివారు వ్యవహరిస్తూ వుంటారు. ప్రతి రాష్ట్రంలోనూ రెండు రకాల పరిస్థితులు చెల్లుబాటు అవుతూవుంటాయి; ఒకటి: పూర్తిగా రాజకీయాలకు సంబంధించింది. రెండవది: తదితరమైన రాష్ట్ర సర్వ ప్రజా శ్రేయస్సుకు సంబంధించింది. ఈ రెండో పరిస్థితి రాజకీయాలలో లగ్నం అయిపోయి వున్నవారికి అంతగా అవగతం కాదు. గవర్నరు మాత్రమే అటువంటి విశాలాద్దృష్టితో వ్యవహరించగల్గుతారు. కారణం: గవర్నరుకు రాజ్యాంగధర్మం ప్రధానం కాని, పార్టీ ప్రణాళికలు ప్రధానం కావు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ తానుపిళ్లై జీవితం ఆదినుంచీ ప్రజల శ్రేయస్సుకు అంకితమైపోయిన జీవితం. ఆ శ్రేయస్సాధన ఏవిధంగా జరగాలో రాజ్యాంగం వివరిస్తున్నది. ఆ రాజ్యాంగం ప్రతినిధిగా శ్రీ తానుపిళ్లై ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా శ్రేయస్సుకు కృషిచేస్తారని నిస్సందేహంగా చెప్పవచ్చు. పదవీ స్వీకారం చేసిన శ్రీ తానుపిళ్లైకు ఇదే మా స్వాగతం.

కాశ్మీర్ సమస్యపై షేక్ వైఖరి

భారత ముస్లింలపమర్యాద: భద్రతామండలికి తంతి

కలకత్తా, మే 4: భారతదేశంలో కాశ్మీర్ చేరికను తిరగతోడాలని భద్రతామండలిలో పిటిషన్ చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ పశ్చిమబెంగాల్ ముస్లిం సంఘాలు, నాయకుల మండలి అధ్యక్షునికీ, మండలి సభ్యులకు టెలిగ్రాములు పంపించారు.

ఈ టెలిగ్రాముల నకళ్లను ఢిల్లీలోవున్న సర్వదేశాల రాయబారులకు అందజేశారు.

భారతదేశంలో ముస్లిములు మంచి సౌభ్యంతో జీవిస్తున్నారని, పాకిస్తాన్ దళపతుల ఆశలకనుగుణంగా వారు ఈ నాయకులు తమ యీ టెలిగ్రాములలో పేర్కొన్నారు.

కాశ్మీర్‌పై షేక్ అబ్దుల్లా నిర్ణయం

వ్యవధి యివ్వాలని కృపలానీ సూచన

న్యూఢిల్లీ, మే 4: షేక్‌అబ్దుల్లా ఒక నిర్ణయానికి రావటానికి చాలా వ్యవధి తీసుకుంటున్నప్పటికీ ఒక నిశ్చితాభిప్రాయానికి రావటానికి అయనకు కాస్తంత వ్యవధి నివ్వాలని ఆచార్య కృపలానీ చెప్పారు.

షేక్‌అబ్దుల్లా ప్రసంగాలపై వచ్చిన పెక్కు వ్యాఖ్యానాలను ప్రస్తావించి, ఆచార్య కృపలానీ యీ విధంగా ప్రకటించారు "అయన మనస్సు ఏవిధంగా ఉన్నదో తెలియని పరిస్థితిలో, బాధ్యత ఎరిగిన ఎరుగని నాయకులు, ప్రభుత్వంలో ఉన్నప్పటికీ, లేక వెలపల ఉన్నప్పటికీ, ఏదో ఒక రాజకీయ వక్రతకి తెరదీసే ఎ పార్టీకీ నిండకపోయినా- పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారంటే, పరిస్థితిని మరింత గందరగోళమాత్రవే చేస్తున్నారు.

"షేక్ అబ్దుల్లా నిర్బంధంగా విడుదల చేయబడిన తరువాత, అనేక బహిరంగ సమావేశాల్లోను, పత్రికా ప్రతినిధుల గోష్ఠులలోను రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ఆయన ప్రసంగాలు వక్రతిలో తప్పగా ప్రకటించబడుతున్నాయని టేపురికార్డు చేయబడిన ఆయన ప్రసంగాలు ఆయన మిత్రులవద్ద ఉన్నాయనీ షేక్ సన్నిహితవర్గాలవారు చెపుతున్నారు. ఆయన మనస్సు ఏవిధంగా పనిచేస్తున్నదీ ఆ టేపురికార్డు చేయబడిన ప్రసంగాలు తెలుపుతాయని గూడా వీరంటున్నారు. అయితే యీ టేపురికార్డు ప్రసంగాలను యింతవరకు ప్రజలముందు ఉంచలేదు. షేక్ అబ్దుల్లా జాతకాన్ని సూక్ష్మంగా పరిశీలించిన బుద్ధిశాలియైన జ్యోతిష్కుడు మాత్రమే ఆయన మనస్సు ఏవిధంగా పనిచేస్తున్నదీ చెప్పగలడు."

షేక్ అబ్దుల్లా స్వయంగా, కొంత సంయమనంతో వ్యవహరిస్తూ, అవసరమైనంత వరకే మాట్లాడి ఉన్నట్లయితే బాగుండేది. అయితే 11 సంవత్సరాలు నోరుకట్టుకొని కూర్చున్న రాజకీయవాది అట్లా వ్యవహరిస్తారని ఆశించటం పొరపాటే అవుతుంది. ఆయన ఏమి చేయగల్గుతుంది ఏమిచేయకూడనిది సూచిస్తూ బాధ్యుల్లేని రాజనీతికోవిదులు ప్రకటనలు చేయటం బాగుండలేదు. ఆయన రాజకీయ ప్రసంగాలను పాటించవలసిన అవసరం గూడా అంతగా లేదు. ఒకవేళ ప్రభుత్వం ఆయన మనస్సును మారుస్తుందంటే ఆ కోర్టు విధానంలో ఏకీభవించని నాయకులు అప్పుడు మాట్లాడవచ్చు.

అయినప్పటికీ ఎక్కువ తెలుసునని అనుకునే నాయకులు అయితే పెద్దవేటిగా ఈ విషయాన్ని గురించి సంప్రదించవచ్చు.

కాశ్మీర్‌లోను మిగిత దేశంలోను యీ అభిప్రాయం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో యిది ఒక్కటే ఆశ కలిగించే మార్గము" అని ఆచార్య కృపలానీ తమ ప్రకటనలో మాటిచారు.

సింహావలోకనం

రాజ్యాంగ సవరణ బిల్లులగతి -కేంద్రప్రభుత్వ క్లిష్టస్థితి

* శ్రీ ఇంద్ర మల్‌హోత్ర *

ప్రభుత్వం పరువు ప్రతిష్ఠలకు ప్రాకులాడక బాధ్యతలు తెలిసిన వారి వద్దనుండి పద్నాలుగు విమర్శలను మన్నించి రాజ్యాంగం (18 వ సవరణ బిల్లు)ను ఆమోదించుకున్నందుకు ప్రభుత్వాన్ని మెచ్చుకోవలసిందే. ఈ బిల్లు అత్యవసర పరిస్థితిలో కార్యవర్గం యొక్క అధికారాలను విస్తృతం చేయటానికి ఉద్దేశింపబడింది. అనగా కార్యవర్గం తన ఇష్టానుసారం అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును, పొడిగించవచ్చును.

అయితే ప్రభుత్వాన్ని ఇంతకు మించి మెచ్చుకోలేం. మిగతా అన్ని విషయాలలో ప్రభుత్వం నాసిగానే వ్యవహరిస్తున్నది. మూడు వారాల తర్వాత పార్లమెంటు ఢిల్లీని చేరుకోగానే ఈ బిల్లులపై ప్రభుత్వ నిర్వహణ తీరు మరింతతీసికట్టుగా కనబడింది. రాజ్యాంగం 17 వ సవరణ బిల్లుపై జరిగిన రగడ పూర్తిగా వ్యవహార పద్ధతికి సంబంధించిన విషయమే కావచ్చును. అందువల్ల ఇది లోపనియమైన విషయం కాక పోదు. ప్రభుత్వాన్ని, దేశాన్ని పాలిస్తున్న పార్టీని ఇరుకులో పెట్టిన సంఘటన కేవలం ఇది ఒక్కటే కాదు. ఇది వరలో ఇటువంటి సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఆ సమయాల్లో ప్రభుత్వం అనేది లేదేమో, భారత్ లేని నిన్న ఉటోపియాను చేరుకున్నదేమో అన్నట్లు కనబడింది.

బర్మాలోని భారతీయుల స్థితి గతులను గూర్చి సభ్యులు కోపంగా ప్రశ్నలు కురిపించిన తరుణం ఈ సందర్భాలలో ఒకటి. పరాయి నాగ విద్రోహులు కోహిమా పట్టణం పై దాడి చేసినప్పుడు సభ్యులు అంత కోపంగానూ ప్రశ్నలు వేసిన సందర్భ ఈ పరిస్థితికి సంబంధించిన వాస్తవికాంశాలు స్వాతంత్రం తమకు తెలియనవే విషయాన్ని ప్రియురాలు లక్ష్మీ పనిందాటలేకపోయారు. ఆమెను సమాయంరావటానికి శ్రీ నెహ్రూకు సాధ్యం కాకపోయి: ఉంటుంది. లేదా ఆయనకు ఇష్టం లేక పోయి ఉంటుంది. ఆయన చిరు నవ్వుకు బదులు మాటాడ్డి చిల్లిపుంచుకుని కూర్చున్నారు. కొంత సేపటి వరకు ట్రెజరీ బెంచీలలో నిశ్శబ్దం తాండవమాడింది. చివరకు నాగాప్రస్తావనుండి వచ్చిన ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ లోహియా ధైర్యం చేసి జవాబులివ్వటానికి లేచి నిలబడ్డారు.

* * *

రాజ్యాంగం (18 వ సవరణ) బిల్లు పరిశీలనలో చూపిన నిర్లక్ష్యం, తర్వాత ప్రతిపక్షాలు సమిష్టిగా దానిని తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ ఖాతరు చేయకుండా ఆ బిల్లును లోక్‌సభలోప్రవేశ పెట్టటం ప్రభుత్వంయొక్క శోచనీయ పరిస్థితిని ప్రదర్శిస్తున్నాయి. మొత్తం మీద ప్రజాభిప్రాయానికి, పార్లమెంటు అభిప్రాయానికి మాత్రమే కాకుండా మంత్రి మండలి, కాంగ్రెసు పార్టీలో వెల్లడైన అభిప్రాయాలకు కూడా వ్యతిరేకంగా ఉన్నట్లు కనబడింది. 17 వ సవరణ బిల్లుపై వోటింగు జరుగుతున్నప్పుడు పార్టీ విప్‌లు తగు సంఖ్యలో సభ్యులను హాజరు పెట్టలేక పోయారు. వారి సమర్థతకన్నా వారు నాయకులు, సభ్యుల మధ్య సమాచారాలను అందచేయటానికి అధారపడదగిన వ్యక్తులుగా వ్యవహరించలేకపోవటం ఎక్కువగా నష్టించుకోవలసిన విషయం. ఈ వ్యవహారాన్ని కాంగ్రెసు పార్లమెంటరీపక్షం కార్యవర్గం ముందుకు తీసుకుని వెళ్ళటానికి చాలా రోజులు ముందుగానే అలీలలో కాంగ్రెసు పార్టీలోని సీనియర్ సభ్యులు, గౌరవనీయులు 18 వ సవరణ బిల్లు విషయంలో తమ అంతరాత్మలు తిరుగుబాటు చేస్తున్నాయని, తామ: దానిని సమర్థించలేమని బహిరంగంగా చెప్తూవచ్చారు. కాని ప్రభుత్వం దేనిని పడకపోయి: ఉండవచ్చును, లేదా కనికార్థీ, వాటిని వక్కాకు నెట్టివేసి ఉండవచ్చును.

ఇటీవలి మాసాలో, న్యాయమంత్రిత్వ శాఖకు ప్రతిష్ఠ చేకూర్చే విషయాలేవీ జరగలేదు. 18 వ సవరణబిల్లు ఈ శాఖ ప్రతిష్ఠను మరికొంత క్షీణింపచేసింది. అనేక సందర్భాలలో న్యాయ మంత్రిత్వశాఖ తప్పటడుగు వేసినప్పుడు దానిని దొరకబుచ్చుకున్నారు. న్యాయశాఖ నలభలో వ్యాయాన్నన్నా రాజకీయ విషయాలకి ఎక్కువ ప్రాధాన్యత ఉండవచ్చునని అనుమానాలు కూడా కల్గింది. ఇటీవల ఢిల్లీలో ఒక సహకార అంగడి నీకటి బజారు వ్యాపారం చేసినట్టు ఆరోపింపబడిన కేసు ఇందుకు ఒక ఉదాహరణ. ఇలాంటివి ఇంకా అనేకం ఉన్నాయి.

సమర్థుడు, ప్రతిభావంతుడు అయిన వకీలు శ్రీ అశోక్‌సేన్‌వంటి వ్యక్తి నాయకత్వం వహిస్తున్న సమయంలో ఇంతవరకు లేని కార్యకలాపాలలో మధ్యవలసిన వ్యాయ మంత్రిత్వశాఖ ఇప్పుడు దానిని కోల్పోవటం విచారకరం. యు. పి. లో రాష్ట్ర లెజిస్లేచర్, హైకోర్టు మధ్య వచ్చిన పేచీలో శ్రీ అశోక్‌సేన్ కోర్టు వాక్కులు, ప్రతిష్ఠ, న్యాయ సూత్రాల తరపున గట్టిగా నిలబడారు. మొచ్చుకోదగిన ఈ లక్ష్యాలను నిలబెట్టుటానికి ఆయన చేయగలిగినదంతా చేయవలసినదంతా చేశారా, లేదా అని ఇప్పుడు ప్రశ్నించవలసి ఉన్నది.

* * *

18 వ సవరణ బిల్లు, ఉదంతంవల్ల అనుకోకుండా వచ్చిన ఒక పరిణామం కాంగ్రెసు పార్లమెంటరీపక్షం కార్యవర్గానికి ఇదివరలో పోగొట్టుకున్న అధికారం, ప్రతిష్ఠ మళ్ళా చొంతమట్టుకు: చేకూరాయి. 1962 చివరి నాలు నెలలో 1963 మొదటి ఆరు నెలల్లో అత్యంత సామర్థ్యంతో పని చేస్తున్నట్లు పేరు తెచ్చుకున్న కార్యవర్గానికి క్రింది రోజు ప్రతిష్ఠ తగ్గవారంభించింది. ప్రలు వేటు కంసాలి కిచ్చే అధికార బుజబలను ఈస్టిట్ పెట్టు జడిగా మార్చుటంలో ప్రభుత్వం యొక్క అధికారాన్ని పరిమితం చేయటానికి కార్యవర్గం నిర్ణయం చేసుకున్నప్పుడు నార్టీ సర్వ సభ్య సమావేశంలో తిరుగుబాటు జరిపింది. దీనితో కార్య వర్గం నిర్బలపడ్డట్టయింది. కార్యవర్గం నిర్ణయాన్ని మార్చుటానికి ప్రభుత్వానికి బాగా అడికారులు ఇవ్వబడినవి. వాటినింకా ఉపయోగించలేదు. అయినప్పటికీ కార్య వర్గంపూర్తిగా కోపం తగ్గిందనుకోటానికి వీలేదు.

పొరస్వాతంత్ర్యాలు, ప్రాథమిక హక్కులపై సమర్థించి కార్యవర్గం ఇప్పుడు పరిస్థితిని సరిదిద్దుతున్నది. అయితే ఈ బిల్లులు తీవ్రంగా విమర్శించిన కాంగ్రెసు ఎం.పి.లో కొందరు కార్యవర్గం సభ్యులు కారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. బిల్లును ఘాటుగా విమర్శించిన వారిలో ముఖ్యులు శ్రీ కృష్ణ మీనన్, శ్రీ ఆర్.కె. ఖాదిల్కర్, శ్రీ నవీన్ చౌదరి. వీరిలో ఒక్కరు కూడా కార్యవర్గం సభ్యులు కారు. అయినప్పటికీ ప్రత్యేక ఆహ్వానం పై వారిని సమావేశానికి ఆహ్వానించారు. శ్రీ జగ్‌జీవన్ రాం కూడా సమస్యలో ఉన్నదున్నట్టుగా మిగతావారి అంత ఘాటుగాను బిల్లును విమర్శించారు. కార్యవర్గం సభ్యుల్లో ఇది వరలో నిర్బంధ డిటెన్షన్ పథకాన్ని విమర్శించటంలో ఎంత చురుకుగా ముందడుగు వేశారో ఇప్పుడు కూడా శ్రీ ఏ.సి. జైన్ అటువంటి ముందడుగునే వేశారు. అయితే అందరినీ మించి శ్రీ ఎం.సి. చాగ్లా ఈ బిల్లులోని అవసరవసరమనూహార్థవమైన నశక్తివంతమైన సకలంతో ఖండించి ప్రభుత్వంసర్వజనాభిప్రాయానికి తలవగ్గేటట్టుగా చేశారు. కటువైనవైన రాజకీయాల మధ్య కూడా విద్యా మంత్రి న్యాయం, న్యాయ కార్యకలాపాలకు సంబంధించిన ఉన్నత సూత్రాలను పట్ల తమకున్నులదరాన్నినిలబెట్టుకుంటున్నారు.

దురదృష్ట వశాత్తు 18 వ సవరణ బిల్లు విషయంలో ఉదాత్త వైఖరిని చూపి కార్యవర్గం సాధించిన ప్రయోజనంపై పార్లమెంటరీ పార్టీ వార్షికసమావేశాలను ఆగస్టు మధ్య ప్రాంతం వరకు వాయిదా వేయటానికి తీసుకున్న సమిష్ట నిర్ణయం కొద్దిగా దెబ్బ తీస్తున్నది. సర్వ సభ్య సమావేశం ఈ నిర్ణయాన్ని మార్చుటానికి ముందు జరిగిన రగడ కార్యవర్గానికి కాని, హోదాల్లో ఉన్నవారికి కాని ప్రతిష్ఠ చేకూర్చే విషయం కాదు.

* * *

ఇటీవలి సంవత్సరాలలోముఖ్యంగా పండిట్ పంత్ మృతి చెందిన తర్వాత ఈ కాంగ్రెసు పార్టీ వార్షిక ఎన్నికలు తగాదాలు, తీవ్ర ప్రచారాలతో జరుగుతున్నాయి: ప్రధాన కార్యదర్శి పదవికి, కార్యవర్గ స్థానాలకు అవసరం వాంఛనీయం అయిన దానికన్నా ఎక్కువ తీవ్రంగా పోటీ జరుగుతున్నది. కొద్ది రోజుల క్రితం వరకు ఈ ఏడాదిలో ఈ విధంగా అభ్యర్థుల తరపున ప్రచారం జరగటం కనబడలేదు. అయితే ఈ వాతావరణంలో మళ్ళా సంచలనం కనబడుతున్నది. పరిస్థితి ఇదివరలోకన్నా అధ్వాన్నంగా తయారైంది. ఒకరినొకరు మరొకరికి అనుమానాలు పెరిగాయి. ఒకరికొకరు: దేని పోని దురుద్దేశాలను అంటగట్టు కుంటున్నారు.

తప్పొప్పులు ఏ విధంగా ఉన్నా పార్లమెంటరీ పార్టీ వార్షిక ఎన్నికలను వాయిదా వేయటం వల్ల కనీసం ఒక లాభమైనా కనబడుతున్నది. భవిష్యత్తులోని కార్య వర్గం స్వరూపానికి సంబంధించిన సమస్యలను తీవ్రంగా పరిశీలించటానికి ఇది పార్లమెంటరీ పార్టీకి ఒక అవకాశాన్ని ఇస్తున్నది. ఉప నాయకుని హోదాకు సంబంధించిన వివాదకర పరిస్థితిని గూర్చి గట్టిగా, నిష్పక్షపాతంగా పరిశీలించవలసి ఉన్నది. వారసత్వం కొరకు ఈ పదవికి సీనియర్ మంత్రులు పోటీపడి, పార్టీలో వీరికలు తెస్తారని భయపడి ఈ పదవిని తక్కువ స్థానంలో ఉంచారు. అప్పుడు ఒకరు కాకుండాఇద్దరు ఉపనాయకులను ఏర్పాటు చేయటం మంచిదని భావించారు. మంత్రులెవరో ఈ పదవులకు ఎన్నుకోరాదనే నింత పాంప్రదాయం ఏర్పడింది. తర్వాత నిరపాయకరంగా ఉండటమే ఈ పదవికి కావల్సిన ప్రాథమిక అర్హతగా అయిపోతోంది.

అయితే తర్వాతపరిస్థితులు బాగామారాయి. నాయకుని పదవికి పోటీ పడుతున్న వారు మంత్రిమండలిలోను, నెలవారీకూడ ఉన్నారు శ్రీ నెహ్రూ అనారోగ్యస్థితి, ఆయన ఉపప్రధానిని ఎంత వ్యతిరేకించినా కాంగ్రెసు పార్టీకి సమర్థుడైన తగు ఉప నాయకుడు నిర్మాణం అవసరం. ఇప్పటికిక ఈ సమస్యను ఈ ఏడాదిలో పరిష్కరించే ఆశ లేదు.

—(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

భారత్ నేపాల్ మైత్రికి చిహ్నం

గండక్ ప్రాజెక్టు

గండక్ బిరోసను, విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టు బీహారు, ఉత్తరప్రదేశ్, నేపాలురాష్ట్రాలలో గండక్‌లోయి ప్రాంతాలను సస్యశ్యామలం చేయుచున్నది. ఆ ప్రాంతంలో జనాభా సాంద్రత ఎక్కువ.

భారతదేశం, "నేపాలుదేశాలువర్షరనపాయ సహకారాలతో నిర్వహిస్తున్న పెద్ద ప్రాజెక్టులలో యిది ఒకటి. ఈ ప్రాజెక్టు పూర్తయితే బీహారురాష్ట్రంలోని సరన్, చాంపరన్, ముజఫర్‌పూర్, దర్భంగా ప్రాంతాలలో 26.52 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. దీనికితోడు 22 మిలియను మణుగుల ఆహార పంటలు 12 మిలియను మణుగుల వాణిజ్యపంటలు అదనంగా పండుతాయి.

నేపాల్ రాజు మహేంద్ర 1964 మే 4వ తేదీన గండక్‌బరాజ్‌కు భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూసమక్షంలోశంకుస్థాపనచేశారు. ఇది ఇండో—నేపాల్ సరిహద్దులో బైసాలోటన్‌పద్ద ఉన్నది. మహేంద్ర రాజు 1959లో నేపాల్‌లోని దిర్‌పూర్‌పద్ద కోసీబరాజ్‌కి శంకుస్థాపన చేశారు. ఆ ఉత్సవంలోకూడా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో గోరక్‌పూర్, టారియా జిల్లాలలో 5.92 లక్షల ఎకరాల సాగులోకి వస్తాయి. నేపాల్‌లో 1,45,900 ఎకరాల భూమి సాగులోకి వచ్చి అదనంగా 10 మిలియను రూపాయల విలువగల ఆహారధాన్యాలు పండుతాయి. లభించే విద్యుచ్ఛక్తి ఆ ప్రాంతపు ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుంది. స్థానికులైన నివుల కార్మికులకు, సామాన్య కార్మికులకూ ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆ బ్యారేజిమీదుగా నిర్మించేరోడ్డు వంతెన తూర్పు, పశ్చిమ నేపాల్‌ల మధ్య ఆన్ని కాలాలోనూ రాకపోకలు నిరాఘాటంగా సాగడానికి తోడ్పడుతుంది. గండకీనది కుడి ఒడ్డున వరద నిరోధక ఏర్పాట్లు చేస్తుండటం నేపాలులోని కొన్ని ప్రాంతాలకూ, ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్, టియారియా జిల్లాలకు వరదల ప్రమాదం శాశ్వతంగా నివారణ అవుతుంది. ఏటేటా వరదలవల్ల అనేక లక్షల మందికి నష్టం కలిగిస్తున్న కోసీనదిపై ప్రాజెక్టు నిర్మాణానికి ప్రాధాన్యం యివ్వడానికి బీహారు ప్రభుత్వం నిర్ణయించినందున గండక్ ప్రాజెక్టును 1954 వరకూ అంపెట్టలేదు.

తర్వాత 3 సంవత్సరాలపాటు సంప్రతింపులు జరిపినమీదట బ్యారేజి స్థల విషయంలో నేపాలు ప్రభుత్వంతో 1959 డిసెంబరు 4వ తేదీన ఒప్పందం కుదుర్చుకున్నారు. నేపాల్‌లోని రెండు కాలువలు, ఉపకాలువల నిర్మాణ వ్యయాన్ని భరించటానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

గండక్ ప్రాజెక్టు విషయంలో ఇండియా నేపాలు ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందమేరకు, నేపాలు ప్రభుత్వ అనుమతితో భారత ప్రభుత్వం ఒక సమన్వయ సంఘాన్ని నెలకొల్పింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఉమ్మడి సమస్యలను చర్చించి, అక్కడికక్కడే నిర్ణయాలు ఈ సంఘం చేస్తుంది. కార్య నిర్వహణకు ఒక కంట్రోలుబోర్డు ఉన్నది. ఆ బోర్డులో 14 మంది సభ్యులున్నారు. వీరిలో గవర్నరు దానికి అధ్యక్షుడు. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక, సాంకేతిక వ్యవహారాన్నీ ఆ బోర్డు చూస్తుంది.

బ్యారేజి ప్రధానభాగం నిర్మాణం జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థకు అప్పగించారు. 1963 డిసెంబరు 4వ తేదీన పని ప్రారంభించారు. మళ్ళీవు ఆవకట్టు నిర్మాణం పూర్తయింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు 52 కోట్లు ఖర్చు అవుతుంది. అందులో బీహారుప్రభుత్వం రు 26.56 కోట్లు, మిగిలినది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భరిస్తాయి. నేపాలు ప్రభుత్వం స్థలం యిచ్చింది. దేశం మొత్తం మీద అతి తక్కువ వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు యిది.

కిలకత్తావద్ద రైలుపై కాందిశీకులదాడి

పోలీసుకాల్పులలో ఇద్దరికి గాయాలు

కలకత్తా, మే 4: నేటిసాయంత్రం 24 పరగణాజిల్లాలోని బారక్‌పూర్ సమీపంలో, చుట్టుప్రక్కల ప్రాంతాలకు వెళ్లే ఒకటి ఉపయోగించేస్తూ ఉండగా కాందిశీకులుగుంపు ఒకటి రైలుపై ఇటుకలు, టపాకాయలను విసిరింది. వారిని చెదరగొట్టడానికి పోలీసుల ఆయుధధారులు కాల్పులు జరపగా ఇద్దరుగాయపడ్డారు. ఆ ప్రాంతం ఇక్కడికి సుమారు 5 మైళ్ళదూరంలో ఉన్నది.

గాయపడినవారిని తర్వాత ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు.

పోలీసులు ఆరోపణలను అరెస్టుచేశారు. రాత్రి 9 గంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఈ రైలుపై దాడి జరగటానికి ముందు ఒక సమావేశం జరిగిందనీ, ఆ స్థానంలో అమలులో ఉన్న 144 వ సెక్షనుతాలూకా నిషేధ ఉత్తర్వును ఉల్లంఘించి కొందరు కాందిశీకులు ఒక స్థలాన్ని ఆక్రమించుకున్నారనీ, అప్పుడు వారిని తాము అక్కడినుండి వెళ్లగొట్టవలసివచ్చిందని పోలీసులు తెల్పారు.

ప్రజాసమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి యత్నిస్తాను

గవర్నరు శ్రీ తానుపిళ్లై హామీ

హైదరాబాద్ మే 4: "రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు ఎటువంటి అర్థమవ చేసుకొని వాటికి పరిష్కార మార్గము సాధించడానికి చేయుగల్గిన సహాయం అంతా చేస్తాను. సద్భుద్ధితో, పరస్పర సద్భావముతో కృషి చేస్తే పరిష్కార సాధ్యంకాని సమస్య అంటూ వుండదు" అని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రమునుండి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్లై రాష్ట్రప్రజలకు హామీ ఇచ్చారు.

రేడియో ప్రసంగములో గవర్నరు ఇలా చెప్పారు: "ఇవాళ ఉదయం నాచేత ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేయించారు. శాయశక్తుల మీకు సేవచేస్తానని ప్రమాణము చేశాను. ఆ ప్రమాణము నేను ముందు పునరుచ్చారిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు రావడము సంతోషానికి వచ్చినట్టుగా వుంది. నాకు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ప్రాంతము, స్వాతంత్ర్యమైన కేరళలో అయిదింట రెండు వంతులు భూభాగము సమిష్టి మద్రాస్ రాష్ట్రంలో వుండేవి. ఈ రెండు రాష్ట్రాలు దక్షిణ మండలములో చేరి వుండేవి. అంతేగాక ఈ రెండు ప్రాంతాల ప్రజలమధ్య అనేక సంబంధాలున్నాయి. కళలు, సంస్కృతి జీవనవిధానము అంతా ఈ రెండు రాష్ట్రాలలో ఒకటిగానే వుండేవి. ఈ రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను సంపాదించే ప్రాచీనమైన సమస్యగా విడ్ ఒకటి వుంది. అందువలన మీకు సేవచేసే అవకాశము అభించినందుకు ఎంతో ఆనందముగా వుంది. దీనిని ఒక అదృష్టముగా భావిస్తున్నాను.

"ఆంధ్రప్రదేశ్ దేశంలోని సంపన్నమైన రాష్ట్రాలలో ఒకటి. ప్రకృతి ఈ రాష్ట్రానికి ఏ విధమైన లోటును చేయలేదు. గోదావరి, కృష్ణానదులు వాని ఉపనదులద్వారా ఇరిగేషన్ పథకాలకు బాగా విద్యుచ్ఛక్తికూడా అభివృద్ధిచేసే వాయి. నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడులాంటి ప్రాజెక్టులు పూర్తి అయినప్పుడు ఆంధ్రప్రదేశ్ బాగా అభివృద్ధి అయి సుసంపన్నముగా కాగలదు. ఆంధ్రప్రదేశ్ సంపన్నముగా వుండటంవలన దేశములోని ప్రజలందరికీ ముఖ్యంగా ఈ రాష్ట్రమునుండి బియ్యాన్ని దిగుమతి చేసుకునే కొరత రాష్ట్రాలకు ఎక్కువ లాభదాయకంగా వుంటుంది.

వ్యవసాయ సంపదతోపాటు ఈ రాష్ట్రంలో అనేక పారిశ్రామిక పథకాలు అమలుకు యత్నం జరుగుతున్నట్టు వినినప్పుడు సంతోషము కలిగింది. ఇందువలన ప్రజల ఆర్థిక స్థితిమటు పెరిగి ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వమున సమగ్రసంతోషమైన మంత్రిత్వము వున్న రాష్ట్రానికి గవర్నరు అయినందుకు చాలా సంతోషముగా వుంది. ఇటువంటి సుందరమైన సంస్కృతి, సాంప్రదా

17 వ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

రాజాజీ విజ్ఞప్తి: లేకపోతే రావణునిగతే ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరిక

(స్వకీయ విలేఖరి) ఏలూరు, మే 4 :

ప్రతి రైతుకు హానికరమైన రాజ్యాంగం 17-వ సవరణబిల్లును ఈ నెల 27 వ తేదీలోగా ఉపసంహరించుకోవలసిందిగా కేంద్రప్రభుత్వానికి శ్రీ రాజాజీ విజ్ఞప్తిచేశారు.

నిన్న మొన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ద్వితీయ మహాసభలో ఉపన్యసిస్తూ, రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ప్రజలు పట్టుదలతో వ్యతిరేకించాలని శ్రీ సి. రాజగోపాలాచారి కోరారు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆయన యింకా ఇలా అన్నారు: "రాజ్యాంగం 8 వ సవరణ బిల్లును కాంగ్రెసు ప్రభుత్వము ఉపసంహరించుకున్నది. ఎందుచేతనంటే అలా చేయడం కమ్యూనిస్టులకు యిష్టము. రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ప్రభుత్వము ఉపసంహరించుకోలేదు. ఎందుచేతనంటే, ఆ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా స్వతంత్రపార్టీ కోరుతున్నది గనుక. రాజ్యాంగం 17 వ సవరణబిల్లు పునఃప్రతిపాదనను మే ఆఖరు వారానికి వాయిదా వేయాలని కాంగ్రెసు ప్రభుత్వము తలచినట్లు, మే 6 వ తేదీనవే ఆబిల్లును పునఃప్రవేశపెట్టాలని కమ్యూనిస్టు సభ్యులు నూరు కమ్యూనిస్టుపార్టీ విమర్శనా సభలో, ఆ సభలో ప్రమాదకరమైన వదనీ, చెడ్డ, వివేకవంతమైన ప్రభుత్వ మేదైనా వెంటనే ఖాయమైంది.

శ్రీ నెహ్రూజీ కమ్యూనిస్టుల సలహాను పరిగణించి, స్వతంత్రపార్టీ నాయకులనూ సంప్రదించి, కమ్యూనిస్టులు సలహాలే అనుసరిస్తున్నారు. స్వతంత్రవాదులు ఎగురుతుండే విధంగా కమ్యూనిస్టుపార్టీ వేసివున్నదని ప్రజలు తెలుసుకోలేదు.

మేము ఇంగ్లీషువాణ్ణి గాకపోయినా ఇంగ్లీషు మాట్లాడుతున్నందుకు క్షమించగోరుతున్నాను నేను భారతీయుడనైనప్పటికీ, పార్లమెంటులో ఇంగ్లీషువుండాలని కోరుతున్నాను. మేము ఆంగ్లభాషను వదులుకుంటే మనము 20 సిద్ధాంతాలను విభజిస్తాము. ఎన్నో ప్రాంతాలుగా, అన్నిభాగాలుగా దేశవిభజన జరుగుతుంది. 1947 నుండి మనము చేసిన అనేకవుపులలో ఒకటి-భారత్‌లో భాషా ప్రాంతాలు ఏర్పాటుచేయడము. కాంగ్రెసుకు ప్రాధాన్యంలో పెట్టడంవల్ల పెద్దపొరపాటు అవుతుంది. మేధావులుకాని వారిలోను యిక్కడ ప్రాచుర్యంలోనికి వచ్చేలా, కాంగ్రెసు ఎలా అధికారములో వుండగల్గుతున్నదో అర్థంకావడం లేదు. మనమిప్పుడు ఇంగ్లీషు నేర్చుకోవడం మనకు అవసరమైనది. అదేమంటే దేవునికి మనపై కోపమువచ్చింది. మరుపై దేవునికి ఎందుకు ఆగ్రహం కల్గింది మనము ఆలోచించి, మనలను మనము పరిదిద్దుకోవాలి. మనలను శిక్షించేందుకు దేవుడే దిగివస్తాడు. మనపై అధికారంలో కాంగ్రెసు వుంటున్నందువల్లనే మనము శిక్షించబడుతున్నాము.

1937 లో కీ. శే. ప్రకాశం పంతులు మేము అవిభక్త మద్రాసు రాష్ట్రానికి ప్రభుత్వంలో వున్నాము. రైతులకు రక్షణ కల్పించడానికి జమీందారీలను రద్దు చేయదలచాము. ఆ విషయంపైనే యుద్ధమొచ్చింది. మేము ప్రభుత్వంనుండి వైదొలగము. జమీందారీల రద్దు కార్యక్రమం జరుగలేదు. యుద్ధము ముగియగానే తిరిగి మేము ప్రభుత్వంలోకి వచ్చాము. జమీందారీల రద్దు కార్యక్రమము తిరిగి చేపట్టబడినది. ఏవో కొన్ని యిబ్బందులెదురయ్యాయి. ఈ జమీందారీల రద్దుశాసనం చెల్లబాటుసుగూర్చి సుప్రీంకోర్టు, కొన్ని రాష్ట్రాల హైకోర్టులు సంశయాలను వెల్లడించాయి ఇందువల్ల ఏర్పడ్డ యిబ్బందులను తొలగించడానికి, రాజ్యాంగాన్ని సవరించేందుకు 1951 లో ఒక బిల్లు పార్లమెంటు ముందుకు తేవడమైనది.

అప్పుడు కేంద్రప్రభుత్వ న్యాయశాఖ మంత్రి డా. అంబేద్కర్. సవరణ బిల్లును ప్రతిపాదిస్తూ, రైతాంగ భూములు సాగుచేసే రైతులకు సంబంధించినంతవరకు ప్రాథమిక హక్కులపై శోక్యం కల్పించకోవ మంటూ జరుగదని, రైత్వారీ భూముల ఆసామీల విషయంలో ఎప్పుడు కూడా ప్రభుత్వము శోక్యం కల్పించుకోదనీ, ఒకవేళ అలా జరిగితే అలాంటి సందర్భాలలో రాష్ట్రపతి కల్పించుకొని తగు చర్య తీసుకుంటారనీ డా. డా. అంబేద్కర్ అప్పుడు హామీ యిచ్చారు. అప్పుడు ప్రధాని నెహ్రూ కూడా పార్లమెంటులో ఉన్నారు. అప్పటినుండి ఇప్పటి వరకూ అదే ప్రభుత్వ ముప్పుది రైత్వారీ భూముల ఆసామీల ఆసామీల వారి స్నేహితులు డా. అంబేద్కర్ హామీలను విశ్వసించారు. అప్పటి న్యాయశాఖ మంత్రి డా. అంబేద్కర్ ప్రకటనలు, యిచ్చిన హామీలు కొంతకాలం తరువాత అదే ప్రభుత్వంచేత, రాజ్యాంగం 17వ సవరణ అంటూ శాసనాల ద్వారా త్రోసివేయబడుతవని రైత్వారీ భూముల రైతులు, వారి స్నేహితులు వూహించలేకపోయారు.

సాధారణ వ్యాపారి తాను యిచ్చిన హామీలను ఉల్లంఘిస్తే, న్యాయస్థానాలు ఆ వ్యాపారిని శిక్షిస్తాయి. కాని, ప్రభుత్వం తా నిచ్చిన హామీని ఉల్లంఘిస్తే, ప్రభుత్వాన్ని శిక్షించే దెవరు? ప్రభుత్వానికి వోట్లు యివ్వకుండా మీరే శిక్షించాలి. వారిని అధికారమునుండి తొలగించటమే మనకు గత్యంతరము. కాంగ్రెసు ప్రభుత్వానికి అధికార మిచ్చినప్పుడు ప్రజల డబ్బు, ఆస్తిపాస్తుల వంతా వాళ్ళు తమ జేబుల్లో వింపుకుంటారని మనము అనుకోలేదు. రైత్వారీ పర్మిట్ కోటా రాజను ప్రవేశ పెడుతామని చెప్పి ఉంటే మనము వాళ్లను అధికారములో ఉంచేవాళ్లము కాదు. ఎల్లకాలము అధికారములో ఉండేందుకు ఈ రైత్వారీ పర్మిట్ రాజు వారికి అధికారాన్నిస్తుంది. ప్రతి ఒక్కరి ఆత్మ విశ్వాసాన్ని, ధైర్యాన్ని ఈ రైత్వారీ పర్మిట్ రాజు హరించింది. అందరి స్వేచ్ఛను స్వాహా చేసింది. ఏ వ్యాపారినైనా పోయి: అడగండి—తనకు రైత్వారీ ఉన్నందున తన పిష్టమైనట్లు వోటు చేయుదునని, అలా చేస్తే తన రైత్వారీ పోవచ్చునని చెబుతాడు.

వ్యాపారులంతా—చిన్న వ్యాపారులు, పెద్ద వర్తకులూ అంతా దేవునియందు విశ్వాసముతో ధైర్యంగా వ్యవహరించాలనీ, కాంగ్రెసుకు డబ్బు, వోట్లు ఇవ్వ నిరాకరించాలనీ కోరుతున్నాను. వోట్లు యివ్వకుండా డబ్బు యిస్తే, కాంగ్రెసువాదులు ఆ డబ్బుతో వేలకొద్దీ వోట్లు కొంటారు. మీరు భయపడటం మానండి, ధైర్యంగా ఉంటే కాంగ్రెసు అధికారం నుండి తొలగించబడుతుందని నేను చూడగలనని విశ్వసిస్తున్నాను.

భారత్ నుండి బ్రిటిష్‌వారిని తరిమివేసేందుకుగాను చట్టోల్లంఘనకై మహాత్మా గాంధి 1930 లో చట్టం కోసం అన్వేషించారు. ఆయనకు ఉప్పు చట్టం కనపడింది. ఆ చట్టాన్ని ఉల్లంఘించవలసిందిగా మహాత్మాగాంధి ప్రజలను కోరారు. కాని ప్రస్తుత ప్రభుత్వము మన కంతటి అవసరము కల్పించలేదు. రాజ్యాంగం 17 వ సవరణబిల్లును ప్రభుత్వం తనంతకు తానే తెచ్చింది. ఉప్పు చట్టం అందరికీ హానికరమని గాంధి చెప్పారు. ఆదేవిధంగా ప్రభుత్వము తెచ్చిన ఈ రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు ప్రతిరైతును దీబ్బతిస్తుంది. రెండిటికీ ఒకే ప్రతిఫలము. ఎందుకంటే, ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని మనము కోరుతున్నాం. ప్రభుత్వ మింకా మొండికెత్తుతున్నది. కాని అలా చేయడంవల్ల మన కార్యాన్ని సులువు చేస్తున్నది. ప్రభుత్వం తన గోతిని తానే త్రవ్వుకొంటున్నది. రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలనే మేము ఇంకా కోరుతున్నాము. ఎందుచేతనంటే రైతులను రక్షించడంలో మనము ఆసక్తి వరులమై ఉన్నాము. కాంగ్రెసు ప్రభుత్వము పతన మవ్వాలని మనము అంతగా కోరడములేదు. కాని దైవము తన యిష్టప్రకారము వ్యవహారాలు జరిపిస్తాడు. మొండిగా వ్యవహరించేటప్పు, కాంగ్రెసువారిని చేయడం ద్వారా దేవుడు వారి పతనాన్ని తీసుకవస్తాడు. నెహ్రూజీలోను, శాస్త్రిజీలోను దేవు డున్నాడు. ఇటీవల నేను వ్రాసిన విధంగా ఈ రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ఈ నెల 27 వ తేదీలోగా ఈ నాయకులు బుద్ధితో ఉపసంహరించుకునేట్లు చేయవలసిందిగా దేవుని ప్రార్థిస్తున్నాను. ఈ విషయంలో గతవారం వారికి ఒక అవకాశాన్ని దేవు డిచ్చాడు. కాని, వాళ్లు మొండిగా ఉన్నారు. ఉత్తమ సలహా యివ్వబడినప్పటికీ, రావణుడు సీతను ఎలా వదలలేదో, అలా కాంగ్రెసు కూడా ఈ రాజ్యాంగం 17 వ సవరణబిల్లును వదలదు. రావణునికిపట్టిన గతే కాంగ్రెసుకు కూడా పడుతుంది. ఈ శాసనాన్ని ప్రజలు వట్టుదలతో వ్యతిరేకించాలని కోరుకున్నాను."

శ్రీ రంగా ప్రసంగం

అంతకు ముందు శ్రీ ఎన్. జి. రంగా ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "చిత్తూరు ఉప ఎన్నికతో భారత చరిత్రలో నూతనాధ్యాయము ప్రారంభమైనది. చిత్తూరు ఉప ఎన్నిక తరువాత జరిగిన, చాలా ఉప ఎన్నికలలో ప్రతిచోట కాంగ్రెసు అభ్యర్థులను వోడించి, ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం పట్ల తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెల్లడించారు.

రాజ్యాంగం 17వ సవరణ బిల్లులో ఆక్షేపణీయాంశములు తొలగించబడినవని ప్రభుత్వము బెబుతోంది. ఇదంతా ప్రజల కళ్లనీళ్లు తుడిచేందుకే, ప్రజలను మోసం చేయడమే ఇందులోని ఉద్దేశము. న్యాయమైన స్థాయిలో ఇప్పుడు నిర్ణయించే భూ కమతాల పరిమితులకులోనుండిన భూములకు ఎలాటిఉండదనిచెబుతున్నారు. భూకమతం గరిష్ఠ పరిమితిని25—30ఎకరాలనుండి 5—2 ఎకరాలకు ముందు కాలములో వచ్చే ప్రభుత్వాలు తగ్గించకుండా అడ్డుకునే దేమిటి? భూకమతం గరిష్ఠ పరిమితి తగ్గించ బడిన వెంటనే చిన్న కమతాలకు కూడా దెబ్బ తగలుతుంది.

స్వంతంగా సాగు చేసుకునే భూమికి ఎలాటి భేదము ఉండదని కూడా చెబుతున్నారు. కాని రైతు ఎంత కాలము స్వంతంగా తనపొలాన్ని సాగుచేస్తాడు? మునతివాడుఅయినాక కూడా సేద్యము చేస్తా డా? ఆశక్తతము తన భూమిని ఎప్పుడైతే కౌలుకిస్తాడో తక్షణమే ఆతని భూమికి ఈ బిల్లు వల్ల దెబ్బ.

ప్రజాహిత కార్యక్రమాన్ని ఆధర్మ పరులైన ప్రజలు కొందరు, అధికారంలోని పార్టీకి చెందిన కొందరు తమ ప్రతి పక్షులపై పగ సాధించేందుకు వినియోగించుకుంటారు.

నెహ్రూ, మొదటి నుండి ప్రస్తుత భారత రాజ్యాంగానికి వ్యతిరేకులే. మొదటి నుండి రాజ్యాంగానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారు. క్లాజు వారీగా రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు ఆయన నెమ్మదిగా ప్రయత్నిస్తున్నారు. ప్రజల భూమిని హస్తగతం చేసుకోడానికి గతంలో బ్రిటిష్ ప్రభుత్వం గానీ, మొఘలుల ప్రభుత్వం గానీ ప్రయత్నించలేదు. భూమందలాన్నతతా తీసుక పోయేందుకు ఒక్క హిరణ్యాక్షుడు మాత్రమే ప్రయత్నించాడు. కాని దేవుడు ఆ హిరణ్యాక్షుని హతమార్చాడు.

రైతుపై ఇంత దృఢమైన పగ, ద్వేషము ఎందుకు? శక్తి వంతుడ లేకుండా రైతు పంట పండించటం లేదా? అన్నదే ప్రశ్న. కార్మికుని మాదిరే రైతు ఎప్పుడైనా సమ్మె చేశాడా? ప్రతిపక్ష కాంగ్రెసును బలపరచి, కాంగ్రెసును అధికారములో విలీనందుకు రైతుకిది శిక్షా? దీనికి ఒకటే సమాధానం అది— రైతు యొక్క స్వతంత్ర ప్రవృత్తికి ప్రభుత్వము భయపడుతున్నట్లు కన్పడుతుంది. రైతు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎగబ్రాకడు. ఇతర దేశాలలోని కమ్యూనిస్టులు, సోషలిస్టులు చూపిన మార్గాన్ని మన ప్రభుత్వము అనుసరిస్తున్నది.

ఈ రాజ్యాంగం 17వ సవరణ ఆమోదించబడటము తప్పనిసరి అనిపించినది. అప్పుడు నాకు రాజాజీ జాబు వ్రాశారు. నిరాశ పడవద్దనీ ఈ బిల్లు విషయంలో ఏదో అజ్ఞాత శక్తి అడ్డు పడుతుందని అందులో రాజాజీ నాకు వ్రాశారు. ఆయన మాట నిజమయింది. అందుకు నిదర్శనము ఇటీవల పట్టిన గతే.

కాంగ్రెసు ప్రభుత్వము అవినీతిని నిర్మూలించ లేదు. ఎందుకంటే అవినీతి పైనే కాంగ్రెసు ఉనికి ఆధారపడి ఉన్న ఉన్నది."

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి కూడా ఉపన్యసించారు.

కాశ్మీర్‌లో పేలుళ్లు

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మే 4 : కాశ్మీర్‌లో ఇటీవల రెండు పర్యాయాలు జరిగిన బాంబు పేలుళ్లను గురించి లోక్‌సభలో సభ్యులు అనేకమైన ప్రశ్నలు వేశారు. ఈ పేలుళ్లు పాకిస్తాన్ విధ్వంసక చర్యలు, గూఢచారివనులు మూలంగా జరిగి వుంటాయనిగూడా చాలా మంది సభ్యులు అన్నారు. ఈ వ్యవహారంలో కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ "ప్రభుత్వానికి ఈ సంగతులన్నీ తెలుసునని, ఇందుకు సంబంధించిన అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నద"ని దేశీయాంగ వ్యవహారశాఖ సహాయమంత్రి సభ్యులకు తెలియజెప్పారు.

రాష్ట్రంలో ఆక్రమంగా ప్రవేశించే వద్దతిని అరికట్టడం జరుగుతున్నదనీ, ఈ సంవత్సరంలో 24 మందిని అరెస్టుగూడా చేశారనీ, వారిని ఇప్పుడు పరీక్ష చేయడం జరుగుతున్నదని గూడా ఆయన తెలియజేశారు.

కాశ్మీర్‌లో ఇప్పుడు పోలీసులు విద్యుత్ కేంద్రాలు మొదలైన ప్రధానమైన కట్టడాలవద్ద గస్తీ తిరుగుతున్నారు అన్నారు.

శ్రీ ఎస్. ఎం. జెనర్జీ ఇంకా ఇతరులు కలిసి తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా కాశ్మీర్‌లో పేలుడు ఉదంతాలను గురించి శ్రీ పాధీ ఈ ప్రకటన చేశారు. ఇంతవరకు ఇట్టి పేలుళ్లు 74 దాకా జరిగినట్లు సభ్యులు పేర్కొన్నారు. ఈ పేలుళ్లు ఒకే నిరంతక్రమంలో జరుగుతూ వుండటాన్ని బట్టిచూస్తే, కాశ్మీర్‌లో సుస్థిరమైన గూఢచారి ముఠా ఒకటి పనిచేస్తున్నట్లు వ్యక్తం అవుతున్నదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

అంతేగాక ఇందులో భారతీయులైన వారు గూడా చేరివున్నారని, అటువంటి సందర్భంలో ఈ ముఠాను రూపుమాపడం ప్రభుత్వానికి ఇష్టతరంగా ఎందుకు కన్పిస్తున్నదో అర్థం కాకుండా వున్నదనిగూడా ఆయన అన్నారు.

పెకింగ్, మే 3 : ప్రపంచంలో ఇప్పటికీ ఎవ్వరూ ఆరోహించని అత్యున్నత శిఖరం షిషాపాంగ్మాను చైనా బృంద మొకటి నిన్న ఆరోహించినట్లు, కమ్యూనిస్టు పత్రిక "పీపుల్స్ డెయిలీ" ప్రకటించింది. టిబెట్‌లో ఉన్న ఈ శిఖరం ఎత్తు 26,291 అడుగులు.

మద్రాస్ గవర్నరుగా పదవీస్వీకరణ సందర్భమున కొత్తగవర్నరు మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ 4 వ తేదీన రాజలాంఛనాలతో ఊరేగింపుగా రాజాజీ హాలుకు వచ్చారు. రౌండ్‌టానానుండి రాజాజీ హాలుమధ్య ఊరేగింపు దృశ్యమిది.

కాశ్మీర్‌పై పేక్‌తో నెహ్రూసమాలోచనలు

జనసంఘ, స్వతంత్రపార్టీ నాయకుల నిశిత విమర్శ

జమ్మూ, మే 4 : సామ్రాజ్యవాద రాజ్యాలు, దేశంలోని జాతీయ వ్యతిరేక శక్తులు, కాశ్మీర్ సమస్యను గందరగోళం చేస్తున్నాయనీ, యీ పరిస్థితి ఫలితంగా అంతర్జాతీయ రాజకీయరంగంలో యిది 'ఫుట్‌బాల్' క్రీడగా తయారైందనీ జమ్మూ కాశ్మీర్ జనసంఘం అధ్యక్షుడు తెలియజేశారు.

షేక్ అబ్దుల్లా యిటీవలి ప్రకటనలు విచిత్ర పరిస్థితిని కల్పించాయనీ మన భవిష్య విధానాలను రూపొందించుకోవటంలో మనము అత్యంత జాగరూకతతో వ్యవహరించవలసి ఉన్నదనీ 'సమైక్యతా సప్తాహం' సందర్భంలో పార్టీ కార్యకర్తలను సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దోగ్రా హెచ్చరించారు.

సరిహద్దుల్లో అస్థిమిత పరిస్థితి

జమ్మూ మే 4 : షేక్ అబ్దుల్లా యిటీవలి ప్రకటనల వలితంగా సరిహద్దు ప్రాంతమైన పూంచ్‌వద్ద అస్థిమిత పరిస్థితి నిర్మాణమైందనీ, జాతీయ వ్యతిరేక శక్తులు విద్రోహ కార్యకలాపాలను దిగేటట్లు ప్రోత్సహించబడుతున్నాయనీ జమ్మూ కాశ్మీర్ జనసంఘ కార్యదర్శి షేక్ అబ్దుల్ రెహ్మాన్ తెలియజేశారు.

5 వేలమంది జనసంఘ కార్యకర్తల ప్రదర్శనలు

జమ్మూ మే 4: కాశ్మీర్ సమస్యపై తమ దృఢవైఖరిని ఉద్ఘాటిస్తూ అయిదువేలమంది జనసంఘ కార్యకర్తలు నగరంలో వివిధ ప్రాంతాల్లో యీ సాయంత్రం ప్రదర్శనలు జరిపారు. వీరిలో చాలామంది స్త్రీలుగూడా ఉన్నారు.

నెహ్రూ వైఖరి : జనసంఘం కార్యదర్శి విమర్శ

హరిద్వారం, మే 4 : పార్లమెంటుకుగాని, తన సహచరులకుగాని సంప్రతించకుండా, శ్రీ నెహ్రూ, షేక్ అబ్దుల్లాతో రహస్యంగా సమాలోచనలు జరుపుతున్న వద్దతిని జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడు విమర్శించారు. కాశ్మీర్ వివాదకరణ తలక్రిందులు చేయటానికి యత్నిస్తే దేశం సహించదన్నారు.

పశ్చిమ పాకిస్తాన్ నుంచి కూడా శరణార్థులు

న్యూఢిల్లీ, మే 4 : పశ్చిమ పాకిస్తాన్ నుంచికూడా అల్పసంఖ్యాకవర్గాలకు చెందిన జనం కాందిశీకులై భారత్‌లో ప్రవేశిస్తున్నట్లు కేంద్ర పునరావాసశాఖా మంత్రి శ్రీ త్యాగి నేడు లోక్‌సభలో ధృవపరిచారు అయితే ఈ వస్తున్నవారినంఖ్య తక్కువగా వున్నదన్నారు. 1964 జనవరి 1 నుంచి మార్చి 31 దాకా ఇట్లా వచ్చినవారినంఖ్య 57 అని, వీరు వలసత్రాలు పుచ్చుకువచ్చారని ఆయన తెలియజేశారు.

తిరిగి రామకృష్ణ దాల్మియా అరెస్టు

న్యూఢిల్లీ, మే4: దాల్మియాజైన్ ఎయిర్ వేస్ లిమిటెడ్ నిధులను ఏమోచేసినదన్న ఆరోపణపై శ్రీ రామకృష్ణ దాల్మియాను నేడు తిరిగి అరెస్టు చేశారు.

రెండు సంవత్సరాల కారావాసం అనుభవించి మొన్న గురువారంనాడే ఆయన విడుదల అయి వచ్చారు.

స్పెషల్ పోలీసు విభాగంవారు నేడు శ్రీ శాంతిప్రసాద్‌జైన్, శ్రీ జయదయాళ్ దాల్మియా, శ్రీ విష్ణుహరిదాల్మియాలను, మరో 11 మందినిగూడా అరెస్టు చేశారు.

ఈ 15 మందిని బెయిలుమీద విడుదల చేశారు.

హైదరాబాద్, మే 2: గవర్నరు, శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ ఉదయం కింగ్‌కోఠిలో వెబ్రాయుమ సందర్శించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిని కలుసుకున్నారు.

సాయంత్రము గవర్నరు, శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందం నివాసమునకు వెళ్లారు.

ప్రైవేటుగా మెట్రిక్యులేషన్ పరీక్షకు వెళ్లే అవకాశం

వచ్చే ఏడాదినుండి ఉస్మానియాలో ప్రారంభం : ప్రెస్‌క్లబ్‌లో డి. ఎస్. రెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, మే 4: వచ్చే విద్యాసంవత్సరం (1965) నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తరగతులకు హాజరు గాకుండా ప్రైవేటు అభ్యర్థులు హాజరవుటకు వీలు అయిన మెట్రిక్యులేషన్ పరీక్షను ప్రారంభించ నున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టరు డి. ఎస్. రెడ్డిద్వారా తెలుస్తోంది.

ప్రస్తుతము రాష్ట్రంలో ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు మాత్రము ఎస్. ఎస్. సి. ఎస్ ఎస్ యల్ సి తో సమానముగా గుర్తించబడిన మెట్రిక్యులేషన్ పరీక్షను నిర్వహిస్తున్నాయి. తెలంగాణాలోని ప్రయివేటు అభ్యర్థుల సౌకర్యముకోసము ఉస్మానియా విశ్వవిద్యాలయంకూడా మెట్రిక్యులేషన్ పరీక్షను నిర్వహించదలచింది.

నిన్న సాయంత్రము తమ గౌరవార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏర్పడనున్న ఔషధ కర్మాగారాల నిర్మాణకు కాంక్షిన అభ్యర్థులమ తయారు చేయడానికిగాను ఫార్మస్యూటికల్ తరగతిని ప్రారంభించనున్నట్లుకూడా డాక్టర్ డి. ఎస్. రెడ్డి చెప్పడం వారు కెమికల్ టెక్నాలజీలో తరగతులు రెట్టింపు చేయబడినట్లు, ప్రతి విశ్వవిద్యాలయం ప్రజల జీవితానికి సంబంధించిన అంశాలపై పరిశోధన జరిపించడము అవసరమని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధి పథకాలనుగూర్చి మాట్లాడుతూ జర్నలిజం డిగ్రీ తరగతిలో తెలుగు జర్నలిజమును ఆప్షనల్ సబ్జక్టుగా చేయదలచినట్లు ఆయన చెప్పారు. ఉర్దూ జర్నలిజమునుకూడా చేర్చే విషయాన్నికూడా పరిశీలిస్తా మన్నారు.

ఉపాధ్యక్షుడు ఇంకా ఇలా చెప్పారు: "మధ్యప్రాచ్య సాహిత్య అధ్యయనమునకు ఒక కేంద్రమును నిర్వాటు చేసే పథకమును విశ్వ విద్యాలయం విరాళాలసంఘం ఆమోదించింది. ఆఫ్రికా సాహిత్యబోధనకు ఉస్మానియా విశ్వ విద్యాలయం ఒకకేంద్రముగా ఎన్నికైంది. వచ్చే విదాదినుండి ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది. అమెరికా సాహిత్య పరిశోధనా కేంద్రము అంతర్జాతీయ కేంద్రముగా అభివృద్ధి కాగలదని విద్యార్థులు అధ్యాపకుల బదలాయింపు విషయంలో మిన్నెసోటా విశ్వవిద్యాలయంతో నున్నందము కుదిరింది. రానున్న ఆయిదేళ్లలో వివిధ విషయాలకు చెందిన అరుగురు ప్రొఫెసర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రానున్నారు. విద్యార్థుల బదలాయింపుకు జర్మన్ విద్యాధికారులు అంగీకరించారు. ఉస్మానియాకు విద్యార్థులను పంపుటకు సుముఖంగా వున్నారు.

పరీక్షలకు కొత్త పద్ధతిని అనుసరించదలచినట్లుగూడా శ్రీ డి. ఎస్. రెడ్డి చెప్పారు. ఈ పద్ధతిలోని విద్యార్థులకు పుస్తకాలు సప్లయి చేయబడుతుని కోరిన సమాచారమును వానినుండి అభ్యర్థులు సేకరించవలసి వుంటుందని ఆయన తెలియజేశారు.

ప్రారంభములో క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆబీద్ ఆలీఖాన్ స్వాగతము చెప్పారు.

సమితుల్లో, పరిషత్తుల్లో శాసనసభ్యుల సభ్యత్వం

జూలై 1 నుండి కొత్త నిబంధన అమలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 3 : శాసనసభ శాసన పరిషత్తుల్లో లేక పార్లమెంటులో సభ్యత్వం ఉన్నవారు పంచాయతీసమితి, జిల్లాపరిషత్తుల్లోని పదవులకు ఎన్నుబకోడిలే, ఆ ఎన్నికైన 15 రోజులలోగా రాష్ట్ర శాసనసభ లేక శాసనపరిషత్తు లేక పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామా ద్వారాకాని ఇతరత్రాకాని వదులుకుంటేనే తప్ప ఆ పదవుల్లో ఉండటానికి వీల్లేదు. 1964 జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే కొత్త గ్రామపంచాయతీల చట్టం సవరణలలో ఈ నిబంధన చేర్చబడింది.

తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలు మొత్తం హైదరాబాద్ కార్పొరేషనులో భాగమైనట్లు లెజిస్లేచర్ సభ్యులు హైదరాబాద్ జిల్లాపరిషత్తు సభ్యులు కావటానికి అర్హులుకారు.

ఇకపై పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల స్థాయిలో సంఘాలకు జరిగే ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య పద్ధతిని జరుగుతాయి.

ఆచార్య బావేతో అబ్దుల్లా చర్చలు

అంతకుముందు సేవాగ్రాం సందర్శన

వార్ధా, మే 4 : షేక్ అబ్దుల్లా నేటి ఉదయం బజాజ్‌వాడిలో సర్వోదయాధ్యక్షుడు ఆచార్య వినోబాభావేను కలుసుకొని మంతనాలు సాగించారు. ఈ ఇద్దరు ఈ పట్టణానికి ఇవ్వాళ ఉదయమే చేరుకొన్నారు.

ఆచార్య భావేతో శ్రీ అబ్దుల్లా జరిపిన మంతనాలలో శ్రీ యుతులు జయప్రకాశ్ నారాయణ్, మీర్జా అఫ్జల్‌బేగ్‌లు గూడా పాల్గొన్నారు.

ఈ సమావేశం జరగడానికి ముందు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య భావేను కలుసుకొని ఢిల్లీలో కేంద్రదాయులలో శ్రీ అబ్దుల్లా సాగించివున్న చర్చల ధోరణిని గూర్చి వివరించి చెప్పారు.

మధ్యాహ్నం ఆచార్యభావే శ్రీ అబ్దుల్లాలు తోడులేకుండా మంతనాలు సాగిస్తారు.

ఆచార్యభావేతో మంతనాలకు రాకముందు శ్రీ అబ్దుల్లా సేవాగ్రాం వెళ్లివచ్చారు. అక్కడ 'గంధి కుటీ'లో కొన్ని నిమిషాలపాటు గడిపారు.

ప్రధానికానంఘంసభ్యుడు శ్రీ మన్నారాయణ్ ఆయనను వెంటపెట్టుకు సేవాగ్రాం తీసుకువెళ్లారు.

మంత్రుల ఇళ్లు

న్యూఢిల్లీ, మే 4: 1962-63 లో మంత్రుల కార్యాలయాలను ఇళ్లను సమశీతోష్ణీకరణం చెయ్యడానికిగాను 27 లక్షల రూపాయలకు పైగా ఖర్చు పెట్టబడినట్లు లోక్‌సభకు నివేదించబడింది. 1961-62లో ఇదే వద్దుక్రింద 22 లక్షల రూపాయలు ఖర్చయినాయి.

నేపాల్ రాజుకు నెహ్రూ స్వాగతం

బైసాలోటాస్, మే 4 : ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇప్పటికు మధ్యాహ్నం 11-55 నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర 12-5కు చేరుకున్నారు.

ఎండ మండుతూవున్న 10 వేల ప్రజలు విమానాశ్రయానికి వచ్చి భారత ప్రధానికి అఖండ స్వాగతం ఇచ్చారు.

శ్రీ నెహ్రూ ఉత్సాహంగా వున్నారు విమానంలోకివి దిగి, టూపులేని కారుఎక్కి విమానాశ్రయం చుట్టూ తిరుగుతూ శ్రీ నెహ్రూ ప్రజల అభినందనలను అందుకున్నారు.

శ్రీ నెహ్రూదిగిన 10 నిమిషాల అనంతరం రాజు శ్రీ మహేంద్ర గూడా వచ్చారు.

రాజుగారికి స్వాగతం ఇవ్వడం కోసం 21 తుపాకులు పేల్చబడినాయి.

విమానాశ్రయం వద్ద ఆయనకు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, బీహార్ గవర్నరు, ముఖ్యమంత్రి, ఇంకా అనేకమంది కేంద్రమంత్రులు బీహార్ మంత్రులు స్వాగతం ఇచ్చారు.

వరిచయాదికాలు పూర్తి అయిన అనంతరం నేపాల్‌రాజు సైనిక గౌరవాభివందనం స్వీకరించారు.

ఆ తర్వాత శ్రీ నెహ్రూ, శ్రీ మహేంద్ర గండక్ ప్రాజెక్టు అతిథి భవనానికి బయలుదేరి వెళ్లారు. అక్కడ వారు విశ్రాంతి తీసుకుంటారు. మంతనాలు జరుపుతారు.

నేపాల్ రాజుతోపాటు ఆయన ప్రధాని డా. తులసీగిరి, విదేశాంగమంత్రి శ్రీ బిస్తా, రవాణా మంత్రి డా. వాగేశ్వర్ ప్రసాద్‌సింగ్ జల విద్

సమాజవికాసం బ్లాకులు 321 కి తగ్గింపు

ఆంధ్రప్రదేశ్ నిర్ణయించినటు చెన్నారెడ్డి వెల్లడి; ఏటా 50 లక్షలు ఆదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 4:

ప్రస్తుతం ఉన్న 448 బ్లాకులను పునర్వ్యవస్థీకరించి మొత్తం 321 సమాజ వికాసం బ్లాకులను ఏర్పాటు చేయటానికి చినరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది. 127 బ్లాకులను తగ్గించటంవల్ల ప్రభుత్వానికి ఏటా రు 50 లక్షలు మిగులుతుంది.

ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి నేటి మధ్యాహ్నం పత్రికా గోష్ఠి నిర్వహిస్తూ ఈ విషయాన్ని వెల్లడి చేశారు. పునర్నిర్మింపబడిన 321 బ్లాకులలో 28 కొండ ప్రాంతాల బ్లాకులని, ఈ కొండ ప్రాంతాల బ్లాకులకు భారత ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని ఇస్తుందని ఆయన తెల్పారు.

ఈ కొత్త బ్లాకులు 1964 జూలై 1వ తేదీ నుండి అమలులోకి వస్తాయని, తరలోగా ఈ ప్రతిపాదికపై సమితులకు ఎన్నికలు జరుగుతాయని ఆయన చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని గూర్చి వివరించే కరపత్రంలో శ్రీ చెన్నారెడ్డి ఇలా అన్నారు: "సమాజవికాస కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్‌లో ఇరువదిమంది 11 ఏళ్ళ నుండి నిర్వహింపబడుతున్నది. 1958లో బల్వంతరాయ్ మెహతా బృందం సిఫార్సులను అమలు చేయటంతో పంచాయతీ రాజుకు ప్రారంభోత్సవం జరిగింది. పంచాయతీ రాజు వ్యవస్థలు నిర్వహించే ప్రధాన కార్యకలాపాల్లో సమాజ వికాసం ఒకటి. ఈ ఉద్యమం, గ్రామీణ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన ఈ సంస్థల నిర్వహణలో మాకు అనేక రకాల అనుభవాలు ఎదురైనాయి. ఇంతవరకు సంపాదించిన అనుభవం దృష్ట్యా ప్రతీ బృందం, నిర్వహణలకు పెడుతున్న ఖర్చు విపరీతంగా ఉన్నదని, పరిమితమైన నిధులు లభ్యం చేయ బడుతున్నందున వాటి పని విధంగా దుబారాచేయటం తగదని పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, ప్రభుత్వ విమర్శకులు నానాటికీ ఎక్కువవుతున్నాయి.

"బ్లాకుల్లోని సిబ్బందికి స్థానిక అవసరాలకు పొత్తు ఉండటం లేదనే విమర్శ కూడా వచ్చింది. అనేక ప్రాంతాలలో బ్లాకులు చిన్నవిగా ఉండటం వల్ల స్థానిక వర్గాలకు బలం పెచ్చి ఈ కార్యక్రమాల లక్ష్యం దెబ్బతిన్నది. అందువల్ల ప్రభుత్వం పంచాయతీ సమితి బ్లాకుల పునర్వ్యవస్థీకరణవిషయాన్ని పరిశీలించటానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించింది.

"ఈ ఉన్నతాధికార సంఘం పంచాయతీ రాజుకు సంబంధించిన వివిధ వ్యక్తులు, భారత ప్రభుత్వ ప్రతినిధుల అభిప్రాయాలను పరిశీలించింది. జనాభా, జనాభా సాంద్రత, సమాచార సౌకర్యాలు మున్నగు విషయాలు నన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్రంలోని 448 బ్లాకులను, యథాతథంగా ఉంచే షెడ్యూల్డ్, కొండ ప్రాంతాలలోని 28 కొండ ప్రాంతాల బ్లాకులతో సహా 290కి తగ్గించ వచ్చునని ఈ సంఘం సూచించింది. ప్రభుత్వం ఈ సిఫార్సులను పరిశీలించి ఒక జిల్లాలోని మొత్తం బ్లాకుల సంఖ్యను మూడవ వంతుకు పైగా తగ్గించరాదని తాత్కాలికంగా నిర్ణయించింది. బ్లాకులను 306గా పునర్నిర్మించటానికి సంకల్పించింది.

"మన రాష్ట్రంలోని మొత్తం గ్రామీణ ప్రాంతం, గ్రామీణ జనాభా మా వైఖరికి ప్రాతిపదికగా ఉన్నది. మొత్తం గ్రామీణ ప్రాంతం సుమారు 1,04,600 చ. మై. జనాభా దాదాపు 297 లక్షలు. మొత్తం పంచాయతీల సంఖ్య 15,145. ఇందులో 9.85 లక్షల జనాభా కొండ బ్లాకులలో ఉన్నది. కొండ బ్లాకుల వైశాల్యం సుమారు 11,300 చ. మై. వాటిలో 760 పంచాయతీలు ఉన్నాయి. మిగిలిన గ్రామీణ ప్రాంతం 93,300 చ. మై, 287.15 లక్షల గ్రామీణ జనాభా, 14,385 పంచాయతీలు బ్లాకులకు 1 లక్ష జనాభాను ప్రాతిపదికగా తీసుకున్నా సుమారు 287 బ్లాకులు సరిపోతాయి. అనగా మొత్తం 315 బ్లాకులు సరిపోతాయి. విస్తృతంగా మేము ఆలోచించిన తీరు ఇది. ఉన్నతాధికార సంఘం వివరాలను కూడా పరిశీలించింది. అన్ని అంశాలను లెక్కలోకి తీసుకుంది.

ఈ సమస్యపై కేంద్ర సమాజ వికాస మంత్రిత్వ శాఖకు కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. చిన్న బ్లాకులు ఉండటం సుందరని వారు భావిస్తున్నారు. ఈ విషయాన్ని మేము గుర్తించాం. మేము, ప్రస్తుత ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఈ సమస్యను పలుసార్లు కేంద్ర మంత్రితో సంప్రతించాం. ఉన్నతాధికార సంఘం కూడా కేంద్ర సమాజవికాస శాఖ, ఉపమంత్రి, ఆ మంత్రిత్వశాఖ అధికారులు, ప్రణాళికా సంఘంవారితో సంప్రదించియున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ధోరణిని సర్దుబాటు చేసుకోవటానికి యత్నించింది. అవసరమైన విస్తరణ సర్వీసులకు ఎటువంటి ఆటంకం కలుగనివ్వలేదు.

"మరి స్వరూపాన్ని రూపొందించినప్పటికీ కొన్ని విషయాలు అస్పష్టంగా మిగిలిపోయాయి. అందువల్ల కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డె ను ఆహ్వానించాలని మేము భావించాం. ఆయన మా ఆహ్వానాన్ని స్వీకరించి దయతో ఇక్కడకు వచ్చారు.

"ఆయనతో ముఖ్యమంత్రి, నేను సుదీర్ఘమైన చర్చలు జరిపాం. మా అధికారులు కూడా కేంద్ర మంత్రిత్వశాఖ అధికారులతో చర్చలు జరిపారు. ఈ చర్చలు మా భయాలను తొలగించి వివరాల విషయంలో మా అభిప్రాయాలను పరస్పరం అర్థం చేసుకోవటానికి తోడ్పడ్డాయి. అవసరమైన విస్తరణ సర్వీసులు, వ్యవసాయ విస్తరణాధికారులు, వైద్య సిబ్బంది, ముఖ్య సేవికలు, గ్రామసేవికలు మున్నగు ఉద్యోగుల సేవలకు ఎటువంటి ఆటంకం కలుగనివ్వలేదని, ఇదివరలో ప్రజలకు ఏ ప్రాంతములో ఈ సదుపాయాలు లభించేవో ఇప్పుడు కూడా దాదాపు అక్కడే ఇవి అందజేయబడుతాయని తెల్పటానికి సంతోషిస్తున్నాను.

"బ్లాకుల ఏర్పాటుకు ఇంతకన్నా ఖచ్చితమైన నిబంధనలను రూపొందించటానికి ఈ చర్చలు సాయపడ్డాయి. అటవీ ప్రాంతాన్ని మినహాయించగా జనాభా దట్టంగా ఉన్న ప్రాంతాలలో బ్లాకు వైశాల్యం 300 చ. మైలు మించరాదని, 1.0 లక్షలు, 1.5 లక్షల మధ్య జనాభా ఉన్న ఎగువ ప్రాంతాలలో బ్లాకు వైశాల్యం 500 చ. మై. ను మించరాదని ఉన్నతాధికార సంఘం సూచించింది. ఈ చర్చల ఫలితంగా బ్లాకుకు వైశాల్యం 300 చ. మై, జనాభా ఒక లక్ష, 60 పంచాయతీలు ఉండాలనే నిబంధనలను ఉంచుకుని ఈ ప్రతిపాదనలను పునః పరిశీలన చేశాం.

"ఈ నిబంధనల ప్రకారం గణితరీత్యా సరిసమానమైన సక్రమ బ్లాకులను రూపొందించవచ్చును. కాని, తాలూకా సరిహద్దులు రెవిన్యూ విభాగాలు మున్నగు అడ్డులు ఉన్నాయి. తాలూకా సరిహద్దులను దాటడానికి నిశ్చయించినా, వైశాల్యం, జనాభా, పంచాయితీల సంఖ్యల్లో సరిసమానతను సాధించే విధంగా బ్లాకులను ఏర్పాటు చేయటం సాధ్యపడలేదు.

"ఇంచుమించు హద్దు వరకు వచ్చిన బ్లాకుల విషయంలో సర్దుబాటు చేయటానికి మా శక్త్యానుసారం ప్రయత్నించాం. తత్ఫలితంగా బ్లాకుల సంఖ్య 306 నుండి 321 కి పెరిగింది. పైన వివరించిన విధంగా ఇంతకన్నా ఎక్కువ సరిసమానతను సాధించటం అసాధ్యం కావున విస్తృత ప్రాతిపదికపై మాత్రమే బ్లాకులను పునర్వ్యవస్థీకరించామని స్పష్టం చేస్తున్నాను.'

"ఈ నెల 2 వ తేదీన 'రవీంద్ర భారతి' ఆవరణ (హైదరాబాద్) లో 'కళాభవన్' కు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు విద్యామంత్రి శ్రీ పి వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

భారత్‌లో శాస్త్రవిద్యల స్థాయి పెంచేకార్యక్రమం

భారత్, అమెరికా సమష్టి కృషి: విశ్వవిద్యాలయాల్లో 6 వారాల కోర్సులు

న్యూయార్కు, మే 4:

భారత్‌లో శాస్త్రవిద్యాస్థాయిని పెంచటానికి ఉద్దేశించబడిన 'అత్యవసర కార్యక్రమం'లో భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయి.

ఈ కార్యక్రమం జూన్ 8 వ తేదీన ప్రారంభించబడుతుంది. అప్పుడు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుండి 32 మంది ప్రముఖ అమెరికన్ శాస్త్రజ్ఞులు, గణిత శాస్త్రజ్ఞులు భారత్‌కు బయల్దేరి, అక్కడ ఆరు వారాలపాటు జరిగే విస్తృత బోధన, శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ ప్రాజెక్టులో గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలు, జీవ శాస్త్రానికి సంబంధించిన కొత్త పరిశోధనలపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

"భారత్ త్వరితగతిని పారిశ్రామికవంతం అవుతున్నది. కాని, అక్కడ సెకండరీ పాఠశాలల్లో శాస్త్రబోధన ఇంకా పాత పద్ధతిలోనే సాగుతున్నది" అని అమెరికన్ కార్యక్రమ సమన్వయదారు ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ షూమేకర్ పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

"భారత్ సుశిక్షితులైన శాస్త్రజ్ఞులను ఎంత త్వరలో అధిక సంఖ్యలో తయారు చేయగలదో అంత చురుకుగా భారత్ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో స్వయం సమృద్ధిని సాధించగలదు." అని ఆయన తెల్పారు.

ఈ కార్యక్రమం వల్ల భారత్ అధ్యాపకులకు ఆధునిక శాస్త్రానికి సంబంధించిన తాజా పరిశోధనలను పరిశీలించే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమం తాలూకు భారత, అమెరికన్ నేతలు భారత్‌లో ఒక జాతీయ విద్యాసంస్థ ఏర్పాటు కావటానికి ఈ కార్యక్రమం దారితీయవచ్చునని ఆశిస్తున్నారు.

శాస్త్రబోధనలో ఆరు వారాల కోర్సులు 16 ప్రముఖ భారతీయ విశ్వవిద్యాలయాల్లో నిర్వహింపబడతాయి. వాటిల్లో పంజాబు, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.

భారత్‌లో సైన్సు సబ్జెక్టుల బోధనా పద్ధతులు పురాతనంగాను, స్వల్పంగాను ఉన్నందున ఈ కార్యక్రమం అవసరమైంది (నాఫెన్)

40 ఏళ్ళనాటి డాంగే లేఖలు

నకళ్ళ సమర్పణకు హాథీ సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 4: జాతీయ వ్యవహార పత్రాలలోని డాంగే లేఖల నకళ్లను సభవారికి అందజెయ్యగలనని నేడు రాజ్యసభలో దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ శ్రీ లోకనాథమిశ్రా ప్రశ్నకు లిఖితపూర్వకమైన సమాధానమిస్తూ పేర్కొన్నారు.

1924 జులై 26 వ తేదీన భారత వైస్రాయికి డాంగే వ్రాసినట్లు చెప్పబడుతున్న లేఖలో తన శిక్షను తగ్గించినట్లయితే తన పలుకుబడిని ఉపయోగించి వైస్రాయ్: ప్రభుత్వానికి సహాయపడగలనని డాంగే హామీ యిచ్చినట్లు ఉన్నదట.

దేశస్థాయిలో విద్యాశాఖ ఉద్యోగాలు

తుదకు మద్రాసు అంగీకారం

న్యూఢిల్లీ, మే 4: అఖిలభారత స్థాయిలో విద్యాశాఖ ఉద్యోగులు కల్పించేందుకు అంగీకరించని మూడు రాష్ట్రాలలో ఒకటైన మద్రాసు తదనంతరం తన అంగీకారం తెల్పిందని, అధికారపూర్వకమైన పత్రమానం మటుకు ఇంకా రావలసి ఉన్నదని నేడు రాజ్యసభలో శ్రీ డి. నారాయణ్ ప్రశ్నకు సమాధానమిస్తూ దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తెలియజేశారు.

మధ్యప్రదేశ్ తన అభ్యంతరాలకు కారణాలు చెప్పలేదని మహారాష్ట్ర ప్రభుత్వం అట్టి అధికారులకు మాతృభాష ఒకటయితే పనిచేసే ప్రాంతం భాష ఇంకొకటి అయితే చిక్కులు వస్తవని చెప్పిందని కూడా మంత్రి అన్నారు.

భారత్‌లో తొలిసారి తెడ్‌ల ఉత్పత్తి

ఫ్రెంచి సంస్థతో హెచ్. ఎమ్. టి. ఒప్పందం

బెంగుళూరు, మే 4: ఇచ్చట హిందూస్తాన్ మెషిన్ టూల్స్ కర్మాగారంలో త్వరలోనే ఒకే యూనుసు ఆటోమాటిక్ తెడ్‌ల (తిరిగే పట్టెడు సాధనం) ఉత్పత్తి ప్రారంభమౌతుంది.

మనూరిన్ అనే ఫ్రెంచి సంస్థ నుంచి సాంకేతిక సహాయం పొందేందుకు హెచ్. ఎం. టి. సంస్థ ఏడేళ్ల ఒప్పందం నేడు చేసుకొన్నది.

భారతదేశంలో ఆటోమాటిక్ తెడ్‌లు ఉత్పత్తికావడం ఇదే మొదలు.

రక్షణ సామగ్రి ఉత్పత్తి దృష్ట్యా కూడా ఈ ప్రణాళికకు అధిక ప్రాముఖ్యం కలదు. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలకు తెడ్‌లు ఉపయోగపడుతవి.

రాయమడుగు ప్రాజెక్టు పని వివరాలు

ఇంజనీర్ వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 3: నిజామాబాదు తాలుకాలోని రాయమడుగు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనిజరుగుతున్నదని నిజామాబాదుజిల్లా పి. డబ్ల్యు. డి, ఇరిగేషన్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. సచిదానందరావు పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 5000 ఎకరాల ఆయకట్టుకు నీటివనర్లు లభిస్తాయి. డామ్ నిర్మాణంలో తూర్పువైపున కుడి, ఎడమ కట్టడాలు దాదాపు పూర్తి అయినాయి. రెగ్యులేటర్‌కు సంబంధించిన భాగం దగ్గరమాత్రం ఇరువైపులా ఇంకా పనిపూర్తి కావలసిఉన్నది.

డంపర్లకు రోడ్లు మొదలైన చిల్లర పనులు పూర్తిచేయ బడినాయి. ఎడమవైపు కాలువ తాలుకు (తవ్వకపనులు పూర్తిఅయినాయి. అందుకు సంబంధించిన ఇతరపనులు కూడ పూర్తి అవుతున్నాయి. ప్రాజెక్టుమీద మొత్తంపని 1965 మార్చినాటికి పూర్తవుతుందని అనుకుంటున్నారు. ఎడమవైపు కాలువనుంచి నీటిని వచ్చే రబి తరుణంలో వదలటం జరగవచ్చును. ఇంతవరకు దీనిమీద రు 22.02 లక్షలు ఖర్చు అయినాయి.

పాలీటెక్నిక్కు హాస్టల్ నిర్మాణం

నిజామాబాదుజిల్లా రోడ్లు, భవనాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ప్రకాశరావు పాలిటెక్నిక్కుహాస్టల్ నిర్మాణం నిమిత్తం రు 3.83 లక్షలు మంజూరైందని, ఈ నిర్మాణం వెంటనే ప్రారంభం చేయబడుతుందని తెలిపినట్లు చేశారు.

నందాతో బక్షి మంతనాలు

న్యూఢిల్లీ, మే 4: బక్షీసులాం మహమ్మద్ నేడు దేశీయాంగమంత్రి శ్రీ నందాను కలుసుకున్నారు. ఈ సందర్భంలో ఆయన శ్రీ అబ్దుల్లా విడుదలవల్ల, ఆ అనంతరం ఆయన ప్రవర్తనవల్ల, కాశ్మీర్‌లో ఏర్పడిన పరిస్థితినిగూడా శ్రీ నందాతో చర్చించినట్లు తెలుస్తున్నది.

బక్షీ విన్నవే ఇతరులకు వచ్చాయి. శ్రీ నెహ్రూతో, శ్రీ శాస్త్రితో మంతనాలు జరిపారు.

డీసెల్ ఇంజన్లకు కిరోసిన్ వాడకం

నివారణకు ప్రభుత్వం కృషి

న్యూఢిల్లీ, మే 4: డీసెల్ ఇంజన్లకు డీసెల్ ఆయిల్ బదులు కిరోసిన్ వాడకం నివారించడానికి సాధన విధానాలు గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పెట్రోలియం, కెమికల్స్ శాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

డీసెల్ ఆయిల్ బదులు కిరోసిన్ వాడడం వల్ల ప్రభుత్వాదాయం తగ్గడమే కాక డీసెల్ ఇంజన్లు చెడిపోతున్నవని కూడా వెల్లడి చేశారు.

హైస్పీడ్ డీసెల్ ఆయిల్, మోటార్ స్పిరిట్ ధరను తగ్గించే విషయమై ఆలోచిస్తున్నామని, ఆయిల్ ధర నిర్ధారణ సంఘం నివేదిక ఈ సంవత్సరాంతంలోగా రాగలదని శ్రీ కబీర్ అన్నారు.

బరోని, కొయాలి రిఫైనరీలు పనిచెయ్యనారంభించగానే కిరోసిన్ విషయంలో దేశం స్వయం సమృద్ధం కాగలదని కూడా తెలియజేశారు.

కాశ్మీర్: నెహ్రూలో మీనన్ విశ్వాసం

న్యూఢిల్లీ, మే 3: భారత ప్రాదేశిక సమగ్రతకు, సార్వభౌమాధికారానికి, గౌరవప్రతిష్ఠలకు హానికరమైన ఎలాంటి ఒడంబడికనైనా అబ్దుల్లాతో గాని, తదితరులతో గాని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కుదుర్చుకోరనే తాను విశ్వసిస్తున్నారని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ పేర్కొన్నారు.

తమ స్వార్థంకోసం అంగ్లో అమెరికన్ కూటమి కాశ్మీర్ సమస్యను సజీవంగా ఉంచాలని కోరేవరకు, షేక్ అబ్దుల్లా యీ వివాదాన్ని మొదటికి లేవదీయడంద్వారా, భారత పాకిస్తానులను సన్నిహితం చేయాలనే తన ఉద్యమంలో విజయులు కాలేరని మహారాష్ట్ర సమితి ఏర్పాటుచేసిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమీనన్ స్పష్టం చేశారు.

తనస్వార్థం కోసమేగాని, కాశ్మీర్ పాకిస్తాన్, కు పోవటంగూడా అమెరికాకు యిష్టం లేదని ఆయన చెప్పారు.

భారత రాజ్యాంగ రచనలో కాశ్మీర్ పాల్గొన్నదనీ భారతదేశంతో యితర రాష్ట్రాలకు ఎలాంటి సంబంధాలున్నాయో కాశ్మీర్‌కు గూడా అంతేనని ఆయన వివరించేశారు.

కాశ్మీర్‌లో భారత్ జోక్యం రాజ్యాంగ బద్ధమైన భారత్‌ఉనికికి మున్న తటస్థించిందన్నారు.

అబ్దుల్లాకు పాక్ ఆహ్వాన పత్రిక

శ్రీ తారీఖ్ అభ్యంతరం

న్యూఢిల్లీ, మే 4: పాకిస్తాన్‌కు రావలసిందిగా ఈ దేశంలోని పాక్ హైకమిషనర్ షేక్ అబ్దుల్లాకు ఆహ్వానపత్రికను ఇవ్వడం పట్ల రాజ్యసభలోని కాశ్మీర్ సభ్యుడుగా శ్రీ తారీఖ్ అభ్యంతరం చెప్పారు.

అసలు శ్రీ అబ్దుల్లాను ఆహ్వానించకపోవడమే దౌత్యమర్యాదలను భంగపరచడంగా పున్నదన్నారు.

ముచ్చటైన 3 వారం
శ్రీనివాస ... విజయవాడ
శ్రీకృష్ణా ... రాజమండ్రి
గీతాంజలివారి

కోహ్రా

వహీదా, బిశ్వజిత్, లలితా పావర్ వ॥
ఫోటోగ్రఫీ, సంగీతం, దర్శకత్వం మూడూ కలిపి మిమ్ములను ముగ్ధులను చేస్తాయి.
తదుపరి చిత్రం:
న్యూ టాకీ ... నెల్లూరు
—పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలు వేసిన టెండర్లు డూప్లికేటులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి 23-5-1964 తేదీ సా॥ 4 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు దేవస్థానము సివిల్ ఇంజనీరు, వారివద్దనుంచి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	పని నిలువ మొత్తం	ప్రథమ డిపాజిట్ మొత్తము	పని పూర్తి చేయు కాలపరిమితి	టెండరు పత్రాల ఖరీదు
1	2	3	4	5	6
1.	తిరుమలలో గెస్టు హౌస్ నిర్మాణము ...	రు. 4,23,000	రు. 10,575	1 సం॥	5/-
2.	తిరుమల, వెంకటాద్రినగర్‌లోని లోపలిరోడ్లను మెటలింగు, సోలింగు చేయుట.	78,700	1,965	3 నెలలు	3/-

షరా:- అగ్రిమెంటులో చేరునపుడు ప్రారంభ డిపాజిట్టు సొమ్మునకు సమానమైన అదనపు సొమ్ము డిపాజిట్టును కంట్రాక్టరు చెల్లించవలెను.

టి. టి. దేవస్థానములు, తిరుపతి. } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఇంజర్ సోల్-రాండ్

స్టెయిన్‌లెస్ స్టీల్ ఫింగర్ వాల్వు
కంప్రెసర్లు
* 5 నుండి 40 సిఎఫ్ఎం వరకు
* ఒంటిలేక జంటదశ యూనిట్లు
* 40 నుండి 250 సిఎఫ్ఎమ్ ప్రెజర్స్
* బాలెన్స్‌డ్ V నిర్మాణము



దక్షిణ ఇండియాలో కన్‌సెషనర్లు
గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్
19 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు.



మీ గృహమునకు కావలసిన అత్యుత్తమమైనది

విశ్వమందలి 40 దేశములలో లక్షలాది ప్రజలు ఉషా పంకాలను కోరుతున్నారంటే, వాటి నాణ్యత, ఇంజనీరింగులోని సూక్ష్మమగు పనితనమే కారణము.
ప్రపంచమందలి మంకాం కార్ఖానాలలో కల్లా పెద్దదగు ఒక్క స్థలమందు నిపుణులగు పనివారలచే తయారు చేయబడిన ఉషా పంకాలు భారత దేశమందు అత్యధికముగా అమ్మబడు గౌరవమును పొందుచున్నవి.
మీరొక పంకాను కొనునప్పుడు, ఉషాను పూర్తిగా విశ్వసించి కొనండి....నేడు అమ్మబడు పంకాలలో అది అన్నిటికన్న ఎక్కువగు ప్రజాదరణను పొందుచున్నది.

అన్ని సీలింగ్ ఫ్యానులకు జంట బాల్ బేరింగులు సమకూర్చుటవల్ల దీర్ఘకాలము చెడిపోకుండ పనిచేయుట తథ్యము.

ఉషా పంకాలు

ది జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

ఏజెంట్లు: సెహ్గల్ ఉషా సేల్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1. అధికారముగల మా డీలర్లందరివద్ద లభించును.

స్వతంత్రాలోచనతో కొత్త ఆయుధాలు కనిపెట్టాలి

రక్షణశాఖ శాస్త్రజ్ఞులకు మంత్రి కొత్త రఘురామయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మే 4: రక్షణ శాఖ తాలూకు పరిశోధనా వ్యవస్థలో స్వతంత్ర 'ఆలోచనా' విభాగం ఒకటి వుండాలనీ, ఆ విభాగం ఇప్పటి ఆయుధాల అభివృద్ధి గురించి ఆలోచించటమే కాక, కొత్త ఆయుధాలను కనిపెట్టటానికి కూడా ప్రయత్నించాలనీ రక్షణ ఉత్పత్తి మంత్రి కొత్త రఘురామయ్య అన్నారు.

శ్రీ, రఘురామయ్య ఇక్కడి ఉస్మాన్ ఎలెక్ట్రానిక్స్ రీసెర్చ్ లేబొరేటరీలో పరిశోధన, అభివృద్ధి సదస్సుల 7-వ సమావేశాన్ని ప్రారంభించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ సమావేశాలు రక్షణ శాఖ నిజ్ఞానశాస్త్ర సలహాదారు డాక్టర్ సూరి భగవంతం అధ్యక్షత వహించారు.

మనదేశం బలిష్ఠమైన సరిహద్దులకు దుర్భేద్యంగా వుండేటట్టు చేయటం మన శాస్త్రజ్ఞుల చేతుల్లోనే వున్నదని, శాస్త్రజ్ఞులు సరియైన సమయంలో సరియైన ఆయుధాలను సమకూర్చాలనీ శ్రీ రఘురామయ్య అన్నారు. అవాంతరపరిస్థితిలో యుద్ధోపకరణాల వ్యవహారాలను ప్రభుత్వంలో సమర్థించినందుకు ఆయన శాస్త్రజ్ఞులకు ధన్యవాదాలర్పించారు. అవాంతర పరిస్థితి ఇంకా తొలగలేదనీ, అటు చైనా, ఇటు పాకిస్తాన్ సన్నద్ధ ఎత్తులు దృష్ట్యా ప్రజలంతా బహుమేలరువుగా ఉండటం అవసరమనీ ఆయన అన్నారు.

సెమి ఆటోమాటిక్ రైఫిల్స్, హెచ్. ఎఫ్. 24 సూపర్ సోనిక్ జెట్స్, ఆర్వో 748 మొదలగు నవీన ఉత్పత్తి ఎంతో హర్షించదగినవి, రెండు సంవత్సరాల క్రితంకంటే ఇప్పుడు మనమే స్వయం ఎంతో పురోగమించిన చిన్న ఆయుధాలు, మందుగుండు సామానుషయంలో కూడా బాగా జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

కొత్తగాచేరే శాస్త్రజ్ఞులను నిరుత్సాహపరచక ప్రోత్సహించ వలసిందని ఆయన శాస్త్రజ్ఞులను కోరారు,

అధ్యక్షుడు డాక్టర్ భగవంతం శాస్త్రజ్ఞుల నిషయంలో సైన్యానికి చెందినవారు తదితరులు అనే భేదం పనికిరాదనీ, అందరూ దేశహితానికి కలసి కృషిచేయాలని అన్నారు. ఈ అణుయుగంలో పరిశోధనఅనేది అత్యవసర అంశం అయిందన్నారు.

మంత్రికి తదితరులకూ లెబొరేటరీడైరెక్టరు డాక్టర్ ధమన్‌కర్ స్వాగతం చెప్పారు. డా. నారాయణరావు కృతజ్ఞతావందనాలతో కార్యక్రమం ముగిసింది.

మూడురోజులపాటు జరిగే ఈ సమావేశాలకు వివిధ ప్రాంతాలనుంచి 50 మంది వచ్చి పాల్గొంటున్నారు.

వయోజనులందరికీ గుర్తు పత్రాలు

అక్రమవలస నివారణకు శ్రీలంక ఉపాయం

కొలంబో, మే 4: శ్రీలంకలోకి అక్రమవలసను నివారించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రపథకాన్ని రూపొందించింది. దీనిప్రకారం దేశంలోని వయోజనులందరికీ సమీప భవిష్యత్తులో ఒక గుర్తుపత్రాలు ఇస్తారు. ఈ కొలమానం లేనివారిని ఇతర దేశీయులుగా గుర్తించి వెంటనే వెళ్లగొడతారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. Sri Ramulu. Phone Madras 22244 & 21747; Hyderabad: 42703.